VISALAANDHRA, VIJAYAWADA, Phone 376 * * * Regd No. H. 203

ప్రార్థన ఉపయోగించు పుస్తకాలు
తప్పక వ ఉపయోగించండి
మీ ప్రార్థనను మా పుస్తకాలలో నిర్ణయింపైన పవిత్ర రీతిని చేసి
ప కాలములో అందించగలడు.
రాజ్ ఆర్ట్ వర్క్సు — రత్నాల మరియు దుమ్ము బాక్సులు రిపేరింగు మా ప్రత్యేకత
అన్ని రకముల ప్రార్థన సామానులు మావద్ద సరసమైన ధరలకు లభ్యంకాగలవు
హెడ్డాఫీసు: ఏలూరు రోడ్డు సూర్యారావుపేట, విజయవాడ-2
బ్రాంచీలు: గాంధీనగర్ నెల్లూరు
ఈదుగురాళ్ళ, సూర్యాపేట, నల్గొండ జిల్లా.

విశాలాంధ్ర

702086

సంపుటి 15 సంచిక 148] విజయవాడ • 30-8-1965 సోమవారం [4 పేజీలు 8 పై

ఎల్లప్పుడు వాడండి
డిస్ట్రిబ్యూటర్స్ నాగేశ్వర్ స్టోర్సు
C.S.C. QUALITY SHOES
Po.Box 64
విజయవాడ-1
ఈ దిగువ జిల్లాలకు
ఖమ్మం, కృష్ణా, గుంటూరు, గోదావరి, వైజాగ్, శ్రీకాకుళం, బరంపురం.

‘ఇతరుల జోక్యం లేకుంటే కాశ్మీర్ సమస్య ఇంత క్లిష్టమయ్యేదికాదు’

పాక్ దురాక్రమణను ఐరాస గుర్తించి ఉండాల్సిందని విజయలక్ష్మి పండిట్ ప్రకటన

కచ్ వివాదంలో బ్రిటన్ జోక్యాన్ని ప్రభుత్వం అంగీకరించినందుకు విమర్శ

అల్లాహాబాద్ ఆగస్టు 28

బయటివారు జోక్యం కల్పించుకొని ఉండని పక్షంలో కాశ్మీర్ సమస్య ఇంత జటిలమైనదిగా తయారై వుండేదికాదని, ఐ రా స కనుక దీనిని నగ్నమైన పాక్ దురాక్రమణగా గుర్తించి వుండిన పక్షంలో ఇది ఏనాడో అంతమై యుండేదని పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు ఉద్ఘాటించారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇక్కడికి సమీపంలోని తన నియోజక వర్గంలోని సోరాన్ వద్ద ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

యుద్ధ విరమణ రేఖను అతిక్రమించి ఐదు స్థావరాలనుండి పాకిస్తానీయులను గెంటివేయడం ద్వారా ప్రభుత్వం సాహసోపేతమైన చర్య తీసుకొన్నదని ఆమె అభినందించారు.

‘మనతో యుద్ధం చేసే స్తోమత పాకిస్తానుకు లేదని మనకు స్పష్టంగా తెలుసు’ అని ఆమె అన్నారు.

కాశ్మీర్ విషయమై పాకిస్తాన్ కొనసాగిస్తున్న ప్రచారాన్ని త్రిప్పికొట్టడంలో మనం [illegible] దృష్ట్యా విదేశాలలో మన ప్రచారాన్ని ఉధృతం చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

కచ్ రాణ్ వివాదం విషయంలో బ్రిటిష్ ప్రధాని జోక్యాన్ని ప్రభుత్వం అంగీకరించినందుకు ఆమె విచారాన్ని వ్యక్తం చేశారు.

మనది స్వతంత్ర దేశం దీనిని మనం తప్ప మనమే పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలి అని అన్నారు.

కచ్ ట్రిబ్యునల్‌లో భారత ప్రతినిధి

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ ఆగస్టు 28

కచ్ వివాద పరిష్కారానికి ఏర్పడనున్న ట్రిబ్యునల్‌లో భారతదేశం నామినేట్ చేయవలసిన సభ్యుని గురించి భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడిక్కడ అధికార ప్రతినిధి తెల్పారు.

పాకిస్తాన్ కూడా ఒక సభ్యుని నామినేట్ చేసేందుకు ఆలోచిస్తున్నదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

కచ్ వివాదంపై ఉభయదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలనే ప్రతిపాదనను వదులుకొని, ఈ సంవత్సరం అక్టోబరు మాసాంతంలోపుగా ట్రిబ్యునల్ ఏర్పాటుకు భారత-పాక్ దేశాలు అంగీకరించాయి.

ముగ్గురు సభ్యులతో ఈ ట్రిబ్యునల్ ఏర్పాటు కావలసివుంది. భారత-పాక్ దేశాలు చెరి ఒక సభ్యుని నామినేట్ చేస్తాయి. మూడవ సభ్యుడు ట్రిబ్యునల్‌కు అధ్యక్షుడుగా వుంటారు. ఈ సభ్యుని ఉభయదేశాలు కలిసి ఎన్నుకోవాలి. ఈ విషయంలో రెండు దేశాలు అంగీకారానికి రాలేకపోతే, ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్ మూడవ సభ్యుని నియ [illegible]

ఇంఫాల్లో పూర్తి హర్తాళ్

కమ్యూనిస్టు నాయకుల అరెస్టు

ఇంఫాల్, ఆగస్టు 28

మణిపూర్ రాష్ట్ర రాజధాని ఇంఫాల్ నగరంలో నిన్నటి ఆహార ప్రదర్శనల సందర్భంగా అనేకమంది కమ్యూనిస్టు నాయకులతోపాటు మణిపూర్ శాసనసభలోని యస్ యస్ పి గ్రూపు నాయకుడు లైశ్రామ్ అచ్చావ్‌సింగ్‌ను కూడా అరెస్టు చేశారు. వీరిలో నలుగురు స్త్రీలు వున్నారు.

ఈ సందర్భంగా మొత్తం 31 మందిని అరెస్టు చేశారు. ఆహార ఆందోళన కమిటీ పిలుపు ననుసరించి నేడు నగరంలో పూర్తి హర్తాళ్ జరిగింది. నేడు నగరంలోని దుకాణాలు బజార్లు మూసివేయబడి వున్నాయి. కళాశాలలు పాఠశాలలన్నీ కూడా మూసివేయబడ్డాయి.

విద్యాసంస్థలన్నింటినీ తిరిగి ప్రభుత్వం ఉత్తర్వు చేసే పర్యంతమూ మూసివుంచాలని ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది.

ముందు జాగ్రత్తలకోసమని నగరమంతటా సాయుధ పోలీసు దళాలు గస్తీ కాస్తున్నాయి.

నిన్నరాత్రి నగరంలో విధించిన కర్ఫ్యూను నేటి ఉదయం 6-30 గంటలకు తొలగించారు.

నిన్నటి రోజు చీఫ్ కమిషనర్ యింటి ముందు ఆహార ప్రదర్శకులపై జరిగిన పోలీసు కాల్పుల్లో కేవలం ముగ్గురు మాత్రమే చనిపోయినట్లు ప్రభుత్వం చెపుతున్నప్పటికీ ఈ సంఖ్య చాలా ఎక్కువగా వున్నదని స్థానిక పత్రికలు రాశాయి.

అయితే ఈ వార్తలన్నీ అసత్యమనీ తన ఇంటి ముందు జరిగిన కాల్పుల్లో కేవలం ముగ్గురు మాత్రమే చనిపోయారని, 30 మందికి స్వల్పంగా గాయాలు తగిలాయని మణిపూర్ చీఫ్ కమిషనర్ శ్రీ బాలేశ్వర ప్రసాద్ నేడిక్కడ చెప్పారు.

నగరంలో ప్రశాంతత

నగరంలో పరిస్థితి మామూలుగా వున్నదని పూర్తిగా అదుపులో వున్నదని ఆయన అన్నారు.

నిన్నటి కాల్పుల్లో ముందు పోలీసులు లాఠీ చార్జి, బాష్పవాయు ప్రయోగాలు జరిపిన అనంతరమే కాల్పులు జరిపారని అన్నారు.

ప్రదర్శకులను చెదరగొట్టడానికి లాఠీచార్జి బాష్పవాయువు ప్రయోగం విఫలమైనందున 14 రౌండ్లు కాల్పులు జరిపినట్లు పోలీసు వర్గాలు చెప్పాయి.

నిన్నటి పరిస్థితిని చీఫ్ కమిషనర్ వివరిస్తూ పోలీసులు బాష్పవాయు ప్రయోగం ద్వారా ప్రదర్శకులను చెదరగొట్టిన అనంతరం ప్రదర్శకులు తిరిగి సమావేశమైనారని, దానితో పోలీసులు ప్రదర్శకులపై మరల తీవ్రమైన [illegible] చెప్పారు.

ప్రదర్శకులు విధ్వంసకాండకు పూనుకొనడానికి ప్రయత్నించారని, ప్రదర్శకులు పోలీసు స్టేషనుపై రాళ్ళు రువ్వడమే కాక, ఆయుధాలు కూడా ప్రయోగించినట్లు ఆయన ఆరోపించారు. దానితో పోలీసులు కాల్పులు జరుపవలసి వచ్చిందని ఫలితంగా ముగ్గురు మాత్రమే గాయపడ్డారని, ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారని, మూడవ వ్యక్తి ఆస్పత్రిలో మరణించాడని, అన్నారు.

విద్యార్థుల సైకిళ్ళు స్వాధీనం

చీఫ్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో విద్యార్థులు తమ సైకిళ్ళను పెట్టగా ఆ సైకిళ్ళన్నింటినీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 106 విద్యార్థుల సైకిళ్ళను స్వాధీనం చేసుకొన్నట్లు అధికారులు తెల్పారు.

కాశ్మీర్‌లో ఐ రా స పరిశీలకులకు స్వస్తి చెప్పాలని డిమాండు

ఫార్వర్డ్ బ్లాక్ నాయకుని ప్రకటన

భోపాల్, ఆగస్టు 28

భారత భూభాగంలో విదేశీ పరిశీలకుల అవసరం లేదని ఐరాసకు భారత ప్రభుత్వం స్పష్టం చేయాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. హల్దర్ నేడిక్కడ డిమాండ్ చేశారు.

కాశ్మీరులో పాకిస్తాన్ జరిపిన దురాక్రమణకు ప్రతిగా భారత ప్రభుత్వం పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోనికి ఒక లక్షమంది సాయుధ భారతీయ వాలంటీర్లను పంపాలని ఆయన అన్నారు.

చైనా మదతుతో పాక్ చేస్తున్న దురాక్రమణను ఎదుర్కొనేందుకు భారత ప్రజలందరినీ సమీకరించవలసిన తరుణం ఆసన్నమైనదని ఆయన అన్నారు.

జమ్మూ-కాశ్మీర్ శాసనసభకు జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో పది మంది అభ్యర్థులను కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నామినేట్ చేసింది

భద్రతాసంఘానికి భారత్ లేఖలు

పాకిస్తాన్ చర్యలను ఖండిస్తూ

న్యూఢిల్లీ ఆగస్టు 28

భద్రతా సంఘ సభ్యులకు సర్క్యులేట్ చేయవలసిందని కోరుతూ ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ జి. పార్థసారధి రెండు లేఖలను నిన్న భద్రతా సంఘ అధ్యక్షునికి అందజేశారు.

“ఆజాద్ కాశ్మీరు” ప్రభుత్వం పేరిట ఇటీవల చేయబడిన ప్రకటనలను పాకిస్తాన్ దురాక్రమణలో భాగంగా మాత్రమే భద్రతాసంఘం పరిగణించాలని శ్రీ పార్థసారధి ఒక లేఖలో స్పష్టం చేశారు.

చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం ఐరాస ప్రణాళికకు, అంతర్జాతీయ న్యాయసూత్రాలకు పూర్తి విరుద్ధమైనదని ఆయన రెండవ లేఖలో విమర్శించారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి మరొకచోట మన సేనల ప్రవేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

భారత సైనికులు యూరీకి దక్షిణంగా యుద్ధ విరమణ రేఖను దాటారు. తగినంతమంది పాకిస్తాన్ దుండగులు కేంద్రీకరింపబడటం చూసి వారు అక్రమంగా కాశ్మీర్‌లో ప్రవేశించకుండా నిరోధించేందుకు భారత సైనికులు యుద్ధ విరమణ రేఖను దాటారు. ఈ ఘటన “ఇటీవలనే” జరిగిందని అధికార ప్రతినిధి తెలియజేశారు.

భారతసైనికులు యూరీకి దక్షిణంగా యుద్ధ విరమణ రేఖను దాటారు. తగినంతమంది పాకిస్తాన్ దుండగులు కేంద్రీకరింపబడటం చూసి, వారు అక్రమంగా కాశ్మీర్‌లో ప్రవేశించకుండా నిరోధించేందుకు భారతసైనికులు యుద్ధవిరమణ రేఖను దాటారు. ఈ ఘటన ‘ఇటీవలనే’ జరిగిందని అధికార ప్రతినిధి తెలియజేశారు.

పాకిస్తాన్ నుంచి కొంత ప్రతిఘటన జరిగిందని అయితే అది అంత ఆవశ్యకమైనది కాదని అధికారులు అన్నారు. పాక్ దుండగులు మామూలు సైనికులు కూడా ఈ ప్రాంతంలో కేంద్రీకరించబడ్డారని, [illegible] ఏమీలేదని అధికార ప్రతినిధి అన్నారు.

ఇతర రంగాలలోని తాజా పరిస్థితుల్ని వివరిస్తూ ప్రతినిధి ఆగస్టు 28వ తేదీ తెల్లవారు [illegible] రంగంలోని భారతీయ స్థావరాలపై పాక్ సైనికులు [illegible] కాల్పులు జరిపారు. [illegible] పాక్ సైనికులు [illegible] అన్నారు. కెరాన్, టూట్, మెండార్ రంగాలలో కూడా పాకిస్తాన్ సైనికులు కాల్పులు కొనసాగించారని తెల్పారు.

పూంచ్ రంగంలో [illegible] పాక్ సైన్యం [illegible] మరికొన్ని ఆయుధాలను [illegible] స్వాధీనం చేసుకొన్నారు.

యుద్ధ విరమణ రేఖకు వారి పాకిస్తాన్ [illegible] భారత భూభాగం మీదుగా [illegible]

(3 వ పేజీ చూడుడు)

గ్రీసు ప్రభుత్వ పతనం

ఏథెన్సు ఆగస్టు 29

వారం క్రిందట రాజ్యాధికారాన్ని చేపట్టిన ఇలియాస్ సిరిమోకాస్ ప్రభుత్వం గ్రీసు పార్లమెంటు విశ్వాసాన్ని పొందలేక పోవటంతో గ్రీసు రాజకీయాల్లో క్రొత్త రాజకీయ సంక్షోభం ఏర్పడింది.

సిరిమోకాస్ ప్రభుత్వాన్ని బలపరుస్తూ 137 మంది ఓటు వేయగా 158 మంది ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేశారు. ఐదుగురు పార్లమెంటు సభ్యులు గైరుహాజరయ్యారు.

గత 6 రోజులుగా పార్లమెంటులో తీవ్రస్థాయిలో మోకాస్ ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానంపై చర్చ జరుగుతున్నది.

ఈ రోజుగాని, [illegible] రేపుగాని తమ మంత్రివర్గ రాజీనామాను రాజుకు సమర్పిస్తానని మోకాస్ తెల్పారు.

పపాండ్రియో ప్రభుత్వాన్ని గ్రీసురాజు కాన్‌స్టాంటిన్ రద్దు చేసినప్పటినుండి గ్రీసు రాజకీయంగా తీవ్ర సంక్షోభం ఏర్పడింది.

పది రోజులుగా కోలార్ గనుల్లో సమ్మె

మధ్యవర్తుల తీర్పుకు కార్మిక సంఘాల సుముఖత

బెంగుళూరు ఆగస్టు 28

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యాన వున్న కోలార్ బంగారు గనుల్లో నేటికి 10 రోజులుగా 13 వేలమంది కార్మికులు సమ్మె చేస్తున్నారు.

ఈ సమ్మె 19 వ తేదీన ప్రారంభమైంది. తమ జీతాలు, కరువుభత్యం హెచ్చించాలని కార్మికులు కోరుతున్నారు.

కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి, రాష్ట్ర కార్మిక మంత్రి ఉభయులూ సంయుక్తంగా మధ్యవర్తిత్వానికి సిద్ధపడితే తాము సమ్మెను విరమించుకొనగలమని సమ్మెకు నాయకత్వం వహిస్తున్న స్థానిక కార్మికసంఘాలవారు తమ సుముఖతను వెల్లడించారు.

సమ్మెవారి కోర్కెలను యధాతథంగా అంగీకరించితే వేతనాల బిల్లు సాలీనా 20 లక్షలు పెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం రు. 17లక్షలు మాత్రమే [illegible] వుంది.

కార్మిక సంఘాల ప్రతినిధులు కేంద్ర ఆర్థిక మంత్రితో సంప్రదింపులు జరుపుతున్నారు.

ఈ కార్మిక సమ్మెలో రాజకీయ పార్టీలకు ప్రమేయం లేదు. కార్మికుల కోర్కెలు అతిసామాన్యమైనవి, అని కార్మిక సంఘాల ప్రతినిధులు ప్రకటించారు.

అమెరికా టెక్సాస్ రాష్ట్రంలో బస్సు-లారీ ఢీకొనడంవల్ల 11 మంది మరణించారు. 28 మంది గాయపడ్డారు.

మహారాష్ట్రలో 3 వేలమంది ప్రదర్శకుల అరెస్టు

ఆహార పరిస్థితిపై ఆందోళన సందర్భంగా

బొంబాయి ఆగస్టు 28

ఆహారపరిస్థితిపై ఆందోళన సందర్భంగా మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్‌లో 942 మంది నేడే అరెస్టయారు. వీరుగాక అకోలా తాలూకాలో 350 మంది, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో మరొక 1800 మందీ అరెస్టయారు.

ప్రభుత్వ ఆహార విధానానికి నిరసనగా జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట ప్రదర్శన జరిపేందుకు పట్టణంలోని వివిధ ప్రదేశాల నుండి వస్తున్న 942 మంది ప్రదర్శకులను నేడిక్కడ పోలీసులు అరెస్టు చేశారు.

అరెస్టయినవారిలో 54 మంది మహిళలు కూడా వున్నారు.

కమ్యూనిస్టు, యస్ యస్.పి, రెడ్ ఫ్లాగ్ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటైన స్థానిక [illegible] సంఘ ఆదేశానుసారం ఈ ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.

నగరంలో 144 సెక్షన్ క్రింద విధించబడిన ఉత్తర్వులను లెక్కచేయకుండా ప్రదర్శకులు నిషేధ ఉత్తర్వులు ఉల్లంఘించి [illegible] దాదాపు 12 చోట్ల పోలీసులు ఈ అరెస్టులను సాగించారు.

అరెస్టు చేసిన వారినందరినీ నేటి రాత్రి పోలీసులు విడుదల చేశారు.

అకోలా తాలూకాలో 350 మంది అరెస్టు

అహమ్మదానగర్ జిల్లాలోని అకోలా తాలూకాలో మరో 350 మంది ఇదే సందర్భంగా అరెస్టయ్యారు.

మహారాష్ట్రలో

బొంబాయి ఆగస్టు 28

ప్రభుత్వ ఆహార విధానానికి నిరసనగా వామపక్ష పార్టీల నాయకత్వాన మహారాష్ట్రలో జరిగిన నిరసన వారోత్సవం సందర్భంగా 350 మందిని దేశరక్షణ చట్టంక్రింద అరెస్టుచేశారు. మరో 1450 మందిని నిర్బంధంలో వుంచారు.

ఈ విషయాన్ని రాష్ట్ర హోం మంత్రి నేడిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఈ విధంగా దేశరక్షణ చట్టం క్రింద అరెస్టుచేయబడిన వారిలో పార్లమెంటు సభ్యులొకరూ, ఐదుగురు శాసనసభ్యులూ, ముగ్గురు శాసన మండలి సభ్యులూ వున్నారని ఆయన చెప్పారు.

గూండాలని ఆరోపించి మరో 1450 మందిని రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు నిర్బంధించారు

కేరళలో బుద్ధ ప్రతిమ రక్షణకు చర్యలు

తిరువనంతపురం ఆగస్టు 28

కేరళలో క్విలన్ జిల్లా కరునాగపల్లి తాలూకాలో బుద్ధప్రతిమ గల ప్రాంతాన్ని రక్షిత చారిత్రక విశేష ప్రాంతంగా” అధికారులు ప్రకటించారు.

జనసంఘ్ పార్లమెంటు సభ్యుని మృతి

న్యూఢిల్లీ ఆగస్టు 29

రాజ్యసభ జనసంఘ సభ్యుడు శ్రీ గిరిరాజ్ కపూర్ నిన్నరాత్రి ఇక్కడ గుండె జబ్బుతో మరణించారు.

ఆయన వయస్సు 52 సంవత్సరాలు. ఆయనకు భార్య, 12 మంది సంతానం వున్నారు.

అమెరికాలో

నీగ్రోలకు పౌరహక్కులు కావాలన్నవాని నాలుక కోసి చంపిన ఘాతుకం

అలబామా, ఆగస్టు 27

అమెరికాలోని అలబామా నగరంవద్ద నీగ్రో పౌరహక్కులకై సాగుతున్న ఆందోళనను బలపరుస్తున్న ఒక వ్యక్తిని శ్వేత జాత్యహంకారులు నిన్న నడిబజారులో పట్టుకుని అతని నాలుకను కోసివేశారు. మరికొంతసేపటికి అతను చనిపోయాడు.

నీగ్రోల ఓటింగు హక్కు తదితర పౌరహక్కులను గురించిన బిల్లును అమెరికా కాంగ్రెసు ఆమోదించినప్పటికీ, అమెరికాలో అనేక ప్రాంతాల్లో ఆ హక్కులకు నానా అవరోధాలు కలిగించడమే కాకుండా, వాటిని అమలు జరపాలన్నవారిపై దారుణ హత్యాకాండ కొనసాగుతున్న విషయం పాఠకులకు తెలిసినదే. లాస్‌ఏంజెల్స్‌లో నీగ్రో పౌరహక్కులకై ఆందోళన జరుపుతున్నవారిపై సాగుతున్న హత్యాకాండలో పోలీసులు కూడా పాల్గొంటున్నారు.

ఫాసిస్టు కిరాతక చర్య అని, మాస్కో రేడియో ఖండన

అలబామావద్ద జరిగిన దారుణ సంఘటనను గురించి మాస్కో రేడియో వ్యాఖ్యానిస్తూ రెండవ ప్రపంచ యుద్ధంలో నాజీకిరాతకులు, తాము ఆక్రమించుకున్న ప్రాంతాల్లో జరిపిన పైశాచిక కృత్యాలతో సమానమైనదని ఈ చర్యను ఖండించింది.

అమెరికాలో బానిసత్వం చట్టరీత్యా రద్దయిపోయి వంద సంవత్సరాలు దాటిపోయినప్పటికీ ఈ నాటికీ నీగ్రోలకు పౌరహక్కులు కావాలన్నవారిపై అక్కడ ఇటువంటి హత్యాకాండ సాగుతున్నదని విమర్శించింది. ‘మహోన్నత సమాజం’ అని అమెరికావారు గొప్ప చెప్పుకొంటున్న సమాజం ఇదేనా’ అని మాస్కో రేడియో ప్రశ్నించింది. ఇతర దేశాలపై సాయుధ దురాక్రమణలోనూ బలవంతంగా దుస్సాహసం చేస్తున్నది. ఈ సమాజమేనా అని ప్రశ్నించింది. వియత్నామ్ ప్రజలపట్ల ఇటు స్వదేశంలోని నీగ్రోలపట్లా అమెరికా పాలకవర్గాలవారి వైఖరి ఒక్కలాంటివే అని మాస్కో రేడియో అన్నది

పంజాబ్ గవర్నరు హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం 8 వారాల పాటు సెలవులో వున్నందున ఆయన స్థానంలో గవర్నరుగా పంజాబ్ ఆర్థిక మంత్రి సర్దార్ ఉజ్జల్‌సింగ్ నియమితులయ్యారు.

ప్రధాని శాస్త్రితో శ్రీ చావన్ భేటీ

న్యూఢిల్లీ ఆగస్టు 28

భారత రక్షణ మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు ప్రధాని శాస్త్రితో [illegible] శ్రీ చావన్ కాశ్మీర్ తాజా పరిస్థితిని గురించి ప్రధానికి తెలియజేసినట్లు భావింపబడుతున్నది



ఏలూరురోడ్డుపై ఘోరమైన లారీ ప్రమాద దృశ్యం

ఏలూరురోడ్డుపై లారీ ప్రమాదంలో యువకుని దుర్మరణం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 29

ఏలూరురోడ్డు సెంటరు సమీపాన, విజయవాడ - ఏలూరురోడ్డు మీద సైకిల్‌పై వెళుతున్న శ్రీ వరకూరి బలరాముడు (ఎనికేపాడు) అనే యువకుని ఎ పి డి 6602 నెంబరు లారీ గుద్దిన ఫలితంగా అక్కడికక్కడే మరణం పొందారు.

ప్రమాదం జరిగినపుడు రోడ్డు కాస్త [illegible] లారీ ఒకటి (యం. యస్ వి 6281) [illegible] ఏర్పడిన [illegible] ఈ ప్రమాదానికి దారితీసినట్లు చెప్పబడుతోంది.

ఎ. పి. డి 6602 నెంబరు లారీ రోడ్డుకో వెళుతూ సైకిల్‌పై పోతున్న లేలాండ్ లారీని పట్టుకుని ఆగివున్న యువకుని గుద్దిందని, బండిగాని, ముందుభాగంగాని యువకునికి తగలలేదని వెనుక జెల్లి దెబ్బకు ఎగిరిపడి లారీ క్రింద పడ్డాడని చూచినవారు చెప్పుతున్నారు.

పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

సెలవు

సోమవారం 30 వ తేదీ వినాయక చవితి సందర్భంగా మా కార్యాలయానికి సెలవు. కాబట్టి 31వ తేదీ “విశాలాంధ్ర” సంచిక వెలువడదు. పునర్దర్శనం సెప్టెంబరు 1 వ తేదీన.

—మేనేజరు

దక్షిణ వియత్నామ్‌లో

గెరిల్లాల మెరుపు దాడులు: సైగాన్ అమెరికా బలాలకు విపరీత నష్టాలు

సైగాన్ ఆగస్టు 28

దక్షిణవియత్నాంలో వియత్‌కాంగ్ గెరిల్లాలు సైగాన్ సేనలపైన, అమెరికన్ బలాలపైన మెరుపుదాడులు సాగిస్తూ విపరీత నష్టాలు కలుగచేస్తున్నట్లు వివిధ రంగాలనుంచి వస్తున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

మెకాంగ్ నది డెల్టా ప్రాంతంలో ఒక అమెరికన్ హెలికాప్టరును గెరిల్లాలు కూల్చివేశారు. [illegible] జరిగిన పోరాటంలో సైగాన్ బలాలకు అమెరికన్ సైన్యానికి ఒక మోస్తరు నష్టాలు వాటిల్లినవని ఇక్కడ అధికారప్రతినిధి ప్రకటించారు. అయితే తాము 50 మంది గెరిల్లాలను హతమార్చామని సైగాన్ ప్రభుత్వం అంటున్నది.

ఇదే విధంగా ప్రాంతంలో సైగాన్ సైనిక స్థావరంపై గెరిల్లాలు మోర్టార్ అగ్నివర్షం కురిపించారు. విపరీత నష్టం కలుగచేసిన విషయం, అమెరికా సైన్యాధికారులు ప్రకటించారు.

సైగాన్‌కు ఈశాన్యంగా 370 మైళ్ళ దూరంలో అమెరికన్ మెరైన్ సైనిక దళంపై గెరిల్లాలు దాడిచేసి, స్వల్పనష్టాలు కలుగజేసి గడిచారని అమెరికా సైనికవర్గాలు తెలిపాయి.

ఇది ఇలా వుండగా, ఉత్తర వియత్నామ్‌పై అగ్నివర్షం కురిపించే విధానాన్ని అమెరికా కొనసాగిస్తూనే వున్నది

వారం రోజుల్లోపుగా లోక్‌సభకు పే కమిషన్ నిర్ణయం

బెంగుళూరు, ఆగస్టు 28

ఒక వారం లోపుగా పే కమిషన్ నిర్ణయం లోక్‌సభకు సమర్పించగలమని కేంద్ర ఆర్థిక శాఖమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు పత్రికా విలేఖరులకు తెల్పారు.

పే కమిషన్ నివేదికపై ఇంతవరకు నిర్ణయం చేయలేకపోయామని, నిర్ణయం తీసుకొన్న తర్వాత, రాష్ట్రపతి ఆ విషయాన్ని లోక్‌సభకు తెలియచేయవలసి వుంటుందని ఆయన చెప్పారు.

వస్త్ర పరిశ్రమయందు సహకార సంఘాల సమాఖ్యను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాష్ట్ర సహకార శాఖా మంత్రి శ్రీ తోట రామస్వామి యీరోజు ఇక్కడ చెప్పారు.

రష్యా నాయకులతో నాజర్ చర్చలు

మాస్కో, ఆగస్టు 28

సోవియట్ నాయకులతో సంప్రదింపులు జరిపేందుకు అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు, [illegible] మాస్కో నగరానికి వెళ్ళారు. వీరి చర్చలలో ప్రధాన సమస్యలలో వియత్నాం, ఒకటని పరిశీలకులు భావిస్తున్నారు.

వియత్నాంపై, అలీన రాజ్యాల సభపై సోవియట్ అభిప్రాయాలను నాజర్ తెలుసుకొనగోరుతున్నారన్న వార్తను ఐక్య అరబ్ రిపబ్లిక్ అధికారులు ధ్రువపరచనూ లేదు, ఖండించనూ లేదు. “ప్రస్తుతానికి మేం చెప్పేది ఏమీ లేదు” అని వారన్నారు.

సోవియట్ నాయకులు నాజర్‌తో 4½ గంటలసేపు ఇవాళ ఉదయం చర్చించారు.

నాజర్‌కు, సోవియట్ నాయకులకు మధ్య జరిగిన 4½ గంటల చర్చలు అత్యంత స్నేహపూర్వకమైన వాతావరణంలో సాగినవని టాస్ వార్తాసంస్థ పేర్కొన్నది.

అనంతరం సోవియట్ నాయకుల గౌరవార్థం క్రెమ్లిన్‌లో నాజర్ ఏర్పాటు చేసిన విందుకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్, అధ్యక్షుడు మికోయాన్ హాజరయ్యారు.

ఈ పర్యటనలో నాజర్ ముఖ్యమైన ప్రకటన ఒకటి [illegible] ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రతినిధి వెల్లడించారు. ప్రపంచ సమస్యలు, [illegible] స్థితి మున్నగువాటిని నాజర్ ప్రకటనలో వివరించి ప్రస్తావించవచ్చు.

దీనిపై చర్చ ఇష్టాగోష్ఠిరీతిలో ఈ సాయంత్రం, రేపు ఉదయం కూడా అరబ్ రిపబ్లిక్, సోవియట్ నాయకులు కొనసాగిస్తారని తెలుస్తున్నది.

సోవియట్ నాయకులు అరబ్ రిపబ్లిక్ నాయకుల మధ్య చర్చలు ప్రధానంగా [illegible] సమస్యలు మాత్రమే చర్చించబడినవని ఉభయ దేశాలకు సంబంధించిన విషయాలు చర్చించవలసిన అవసరమేమీ లేదని తెలుస్తున్నది

నాజర్ మాస్కోనుండి సరాసరి బ్రియోని దీవికి వెళ్ళి అక్కడ యుగొస్లావ్ అధ్యక్షుడు మార్షల్ టిటోతో చర్చిస్తారు.

కేరళ ప్రభుత్వం పత్రికా సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది.

విశాలాంధ్ర

అధికార భాషాసమస్యపై ప్రభుత్వ సందిగ్ధావస్థ

పాకిస్తాన్ దురాక్రమణను ఎదుర్కోవడానికి దేశప్రజలలో సమైక్యత అవసరమే కాని, ఆ కారణంవల్ల వివాదాస్పదమైన ప్రతి సమస్యనూ వాయిదావేస్తూ కూర్చుంటే, అది ఒక విధమైన అవ్యవస్థకు దారి తీస్తుందే కాని, ఐక్యతకు దోహదం చేయదని ప్రభుత్వం గుర్తించినట్లు లేదు. జీతాలూ, బోనస్, ధరలు తిండి గింజలు మొదలగు పీడిత ప్రజల సమస్యలను గురించి ఇక్కడ తడవడం లేదు. వాస్తవంగా పాక్ దురాక్రమణదృష్ట్యా తమ కోర్కెలను వాయిదా వేసుకోవలసిందిగా ఒక వైపు ప్రజలకు సలహా ఇస్తూ, మరో వైపు దోపిడీ వర్గాలకు అనుకూలంగా వీటిని పరిష్కరించడానికి ప్రభుత్వం పూనుకొంటూనే వున్నది. దేశ ప్రజలందరికీ సంబంధించిన ఉమ్మడి సమస్యలను గురించి మాత్రమే ఇక్కడ ప్రస్తావిస్తున్నాము.

సమస్య అన్న తరువాత దీనిపై విభిన్న దృక్పథాలుంటాయి; వివాదాలుంటాయి. ఉదాహరణకు ఉక్కు ఫ్యాక్టరీ స్థల నిర్ణయంపై వివాదాలున్నాయి. అట్లని ఫ్యాక్టరీ నిర్మాణం వాయిదా వేయవలసిందేనా? అన్ని సమస్యలపైన విభేదాలు ఒకే స్థాయిలో వున్నవని కాదు. కొన్నింటిపై రేగిన విభేదాలూ, అసంతృప్తి తారాస్థాయి నందుకొన్నమాట వాస్తవమే. అందువలనే వాటి సత్వర పరిష్కారం కూడ అవసరం. వాటిని వాయిదా వేయటంవల్ల పైన పేర్కొన్నట్లు అవ్యవస్థ ఏర్పడి కొత్త సమస్యలుత్పన్నమవుతాయి.

అధికారభాషా సమస్యపట్ల కూడా శ్రీ నందా ఆలోచనా ధోరణి ఇలాగే వున్నట్లు కనిపిస్తుంది.

ఆయన ఈ విషయంలో ఒక బిల్లును, తీర్మానాన్ని లోక్ సభలో ప్రవేశపెటారు. కాని హిందీ భాషేతర కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ, దేశానికి ప్రమాదం ఏర్పడిన ప్రస్తుత దశలో వివాదగ్రస్తమయిన విషయాలను వాయిదా వేయడం మంచిదని తాను వ్యక్తిగతంగా అభిప్రాయ పడుతున్నాననీ, అయినప్పటికీ, సభ్యుల అభిప్రాయాలు తెలుసుకొన్న మీదట ప్రభుత్వం తుది నిర్ణయం చేస్తుందనీ అన్నారు.

సమావేశంలో పాల్గొన్న సభ్యులు సహజంగానే ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. కొందరు సమస్యను వాయిదా వేయాలంటే మద్రాసు రాష్ట్రానికి చెందినవారు ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే బిల్లూ, తీర్మానం ఆమోదింపబడాలన్నారు.

ఈ సంవత్సరారంభంలో దక్షిణ భారత మంతటా దావానలంలా వ్యాపించిన హిందీ వ్యతిరేకోద్యమం ఒత్తిడి వల్ల, ప్రభుత్వం చేసిన వాగ్దానం ప్రకారం నెహ్రూ హామీలకు చట్టబద్ధ రూప మివ్వడంలో అనవసర జాప్యం జరుగుతున్నదనే అభిప్రాయం హిందీ భాషేతర ప్రాంతాలలో ముఖ్యంగా తమిళనాడులో ఏర్పడింది. పైగా అధికార భాషా చట్టాన్ని సవరించటం సుతరామూ పనికిరాదని హిందీ భాషోన్మాదులు ఆందోళనచేస్తూ వున్నారు. ఈ పరిసితిలో సమస్యను వాయిదా వేయడం వాంఛనీయంకాదు.

రెండవ విషయం తమ మాతృభాషాభివృద్ధిపట్ల కాంగ్రెస్ ప్రభుత్వాలు చూపిన ఉపేక్షే భాషా సమస్యపై హిందీభాషేతర ప్రజల అసంతృప్తి వెనుకగల మూలకారణమనేది, తమిళనాడులో జరిగిన ఆత్మహనన సంఘటనలు స్పష్టం చేశాయి. ఈ విషయం కాంగ్రెస్ అధిష్ఠానవర్గం కూడా కొంత వరకు గుర్తించింది. అయితే విదేశీ పరిపాలన దుష్ఫలితంగా మన దేశంలోని మేధావి వర్గంలో ప్రాధాన్యం వహించే ఆంగ్లేయ భాషాభిమానులు ఈ హిందీ వ్యతిరేకోద్యమాన్ని స్వార్థచింతతో ఆంగ్లేయ భాషానుకూలంగా తిప్పుకోవడంలో కొంత వరకు కృతకృత్యులయ్యారు. మన దేశంలో కేంద్ర రాష్ట్ర స్థాయిలలో ఇంగ్లీషునే శాశ్వత అధికార భాషగా కొనసాగించడానికి వీరు పూనుకొంటున్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగాల విషయంలో హిందీ భాషేతర ప్రాంతాలవారికి రక్షణ కల్పించేందుకై శ్రీ నందా లోక్ సభలో ప్రవేశపెటిన తీర్మానం ఉద్దేశమేమైనా, ఆచరణలో ఇంగ్లీషు భాషే నిరవధికంగా అధికార భాషగా కొనసాగడానికి అవకాశం కల్గిస్తున్నది.

కేంద్ర ప్రభుత్వోద్యోగాలకు పోటీ పరీక్షలు రాజ్యాంగ చట్టంలో పేర్కొన్న అన్ని భాషలలోను జరగాలనే నిబంధనకు ఈ తీర్మానంలో ఒక షరతు విధించారు. ఈ పరీక్ష కార్యక్రమం స్వరూప స్వభావాలూ దాన్ని అమలు జరపడానికి కావలసిన వ్యవధీ మొదలగు అంశాలపై యూనియన్ సర్వీస్ కమిషన్ అభిప్రాయాలను బట్టి ఈ నిబంధన అమలుకు వస్తుందని తీర్మానం చెప్పుతున్నది.

ఈ కార్యక్రమం ఆచరణ సాధ్యం కాదని యూనియన్ సర్వీస్ కమిషన్ సభ్యులు అభిప్రాయ పడుతున్నట్లు లోగడ వార్తలు వచ్చాయి. ఇప్పుడు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులలో కూడ కొందరు ఇదే విధంగా అభిప్రాయ పడుతున్నారట. దేశం భాషా ప్రాతిపదికపై ముక్కచెక్కలు కాకుండా ఈ షరతు రక్షించగలదని సుప్రసిద్ధ ఇంగ్లీషు దిన పత్రిక "హిందూ" సంతోషంతో వ్యాఖ్యానించడం గమనార్హం.

ఈ విధంగా ఇంగ్లీషు భాషా ప్రియుల కోర్కెను పరోక్షంగా నెరవేరుస్తూ, అదే సమయంలో హిందీ భాషా దురభిమానులను సంతృప్తి పరచడం కోసం త్రిభాషాసూత్రాన్ని ఉల్లంఘించటానికి వారికి ఈ తీర్మానం అవకాశం కలుగ జేస్తున్నది. హిందీ భాషేతర ప్రాంతాల వారు విధిగా హిందీ నేర్చుకోవాలనే షరతు విధించినటుగానే, హిందీ ప్రాంతాలలో విద్యార్థులు విధిగా ఒక దక్షిణాది భాష నేర్చుకోవాలని నిర్దేశించకుండా ఏదో ఒక "ఆధునిక భారతీయ భాషను" (ఇది దక్షిణాది భాష అయితే మంచిదని సలహా) నేర్చుకోవాలనిఅన్నారు. అంటే వారు ఏ ఉర్దూనో, నేర్చుకొంటే సరిపోతుందన్నమాట.

హిందీభాషాభివృద్ధికి పరిపాలనా వ్యవహారాలకు హిందీని క్రమక్రమంగా వినియోగించడానికి ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమం ఎలా అమలు జరుగుతున్నది తెలుసుకొనేందుకు పార్లమెంటుకు ఎప్పటి కప్పుడు వార్షిక నివేదికలు సమర్పింపబడాలని తీర్మానంలో స్పష్టం చేశారు.

కాని ప్రాంతీయ భాషాభివృద్ధి విషయంలో ఇలాంటి నిర్దిష్ట సూచనలు చేయకుండా, వాటి అభివృద్ధికి ఒక కార్యక్రమం రూపొందించి, అమలు జరపాలని మాత్రమే చెప్పారు. వాటిని ఆయా రాష్ట్రాల అధికార భాషలుగా చేయాలని కాని అందుకు ఒక కార్యక్రమం రూపొందించి, అది అమలు జరుగుతున్న తీరుపై వార్షిక నివేదికలు పార్లమెంటుకు, ఆయా రాష్ట్ర శాసనసభలకు సమర్పించబడాలనిగాని తీర్మానం నిర్దేశించలేదు.

ఈ విధంగా హిందీభాషా దురభిమానులను ఇంగ్లీషుభాషా ప్రియులను సంతృప్తిపరచడానికై ప్రభుత్వం చూపుతున్న ఆదుర్దాలో ప్రాంతీయ భాషాభివృద్ధి ఉపేక్షింపబడ్డది.

కార్మికుల భద్రతపై ఢిల్లీలో మహాసభ

న్యూఢిల్లీ ఆగస్టు 28

భారత దేశంలో ప్రతిరోజూ 45 వేల మంది కార్మికులు గాయపడుతున్నట్లు అధికారులు తెల్పుతున్నారు. ఈ పరిస్థితి కార్మికులకు, పరిశ్రమ దారులకు, ప్రభుత్వానికి తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది.

ఈ సమస్యను అనేక త్రైపాక్షిక సమావేశాలలో చర్చించడం జరిగింది.

1963 లో జరిగిన రాష్ట్ర కార్మికమంత్రుల సమావేశం, ఫ్యాక్టరీలలో కార్మికుల భద్రతపై ఒక మహాసభ జరిపి జాతీయ భద్రతా సమితి ఏర్పాటుచేసే విషయాన్ని పరిశీలించాలని సూచించింది.

సెప్టెంబరు 22 నుంచి ఢిల్లీలో జరుగనున్న ఈ మహాసభలో కార్మికుల భద్రతకు సంబంధించిన అంశాన్ని ప్రధానంగా చర్చిస్తారు. ఈ మహాసభను రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రారంభిస్తారు. ప్రమాదాలనివారణకు తగు జాగ్రత్తలు తీసుకునేటట్లు పారిశ్రామిక దారులలో ప్రేరేపించేందుకు జాతీయ భద్రతాసమితి ఏర్పాటుచేసే విషయంకూడా ఈ మహాసభ చర్చిస్తుంది.

బీహార్ రాష్ట్రంలో ఆహార ఆందోళన కొనసాగింపు

ప్రజలపైనా, వామపక్షాలపైనా ప్రభుత్వ దమనకాండ; వర్తక వర్గాల ముందు మోకరింపు

పాట్నా, ఆగస్టు 28

ప్రభుత్వం విపరీతమైన దమన విధానాన్ని సాగించినా బీహార్ రాష్ట్రంలో ఆహార ఆందోళన నిలిచి పోలేదు. కమ్యూనిస్టుపార్టీ, యస్. యస్. పి. లలో కూడిన అతివాద ప్రతిపక్ష ఐక్య సంఘటన దానికి నాయకత్వం వహిస్తున్నది. రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఈసంఘటనను బలపరుచుతున్నవి. అతివాద ఐక్య సంఘటన తలపెట్టిన ఆహారోద్యమం ఆందోళన తొలిదశ విజయవంతంగా ముగిసింది. రాష్ట్రంలో అపూర్వమైన ప్రజావెల్లువ యేర్పడింది.

హఠాత్తుగా పెల్లుబికిన ప్రజా వెల్లువ అగ్నిపర్వతంలా వున్నట్లుండి ఒక్కసారిగా పెల్లుబికిన ప్రజలకోపాగ్నిని 'దేశభక్తి రహితము' అనీ 'సంఘ వ్యతిరేకశక్తుల విధ్వంస కాండ' అనీ నామకరణంచేసి ప్రభుత్వం ఆర్పబోయింది. అయినా ప్రజలు పట్టించుకోలేదు. రాష్ట్రం నలుమూలలా ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనల్లోనూ సమ్మెల్లోనూ పాల్గొన్నారు.

ప్రజలు ఒక్కుమ్మడిగా తమ అసంతృప్తిని వెలిగక్కారు. అధిక ధరలు ఆహారకొరత మూలంగా యేర్పడిన పరిసితి యెంత ఉద్రిక్తంగా వుందో అర్థం చేసుకొని తగు చర్యలు తీసుకొనేటందుకు ప్రభుత్వానికి వ్యవధి నిచ్చారు.

వారం రోజుల పాటు రాష్ట్ర మంతటా పెద్దగా సమ్మెలు, ప్రజా ప్రదర్శనలు జరిగాయి. ఆ తరువాత కొంత విరామం లభించింది. దీనికే సాధారణ పరిస్థితి నెలకొనడం అని ప్రభుత్వం భ్రమపడుతూ వుంది. తాను జరిపిన హింసాకాండతో ఉద్యమం యిక తిరిగి తలెత్తకుండా అణగిపోయి నది అనుకుంటూ వుంది. వాస్తవ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా వుంది. బాధ్యత కలిగిన వర్గాలన్నీ ఈ విషయాన్ని అర్థం చేసుకొంటున్నవి.

ఎస్. ఎస్. పి. ల కమ్యూనిస్టుపార్టీ నాయకులను ప్రభుత్వం మూకుమ్మడిగా అరెస్టు చేసింది. అయినా ఆందోళన గ్రామప్రాంతాలకు పాకిపోతూనే వుంది.

ఈ విషయాన్ని ఇటీవల కాంగ్రెసు కార్యకర్తల ఒక సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి సాహే స్వయంగా ఒప్పుకున్నారు.

ఆహార రంగంలో వైఫల్యం బాధ్యత అంతా ప్రతిపక్షాలదే అని చెప్పి ప్రభుత్వం బుకాయిస్తూ వుంది. పాలకపార్టీ గాని కొన్ని వర్గాలు మాత్రం మరింత వాస్తవిక దృష్టి వ్యవహరిస్తున్నవి.

గతవారం రాష్ట్ర శాసనసభలో ఆహార సమస్యపై జరిగిన చర్చలో వ్యత్యాసం చాలా స్పష్టంగా కన్పించింది. స్పీకర్ అమలు జరిపిన బహిష్కరణ చర్యల ఫలితంగా ప్రతిపక్ష స్థానాలు అన్ని ఖాళీగానే వున్నా కాంగ్రెస్ పక్ష సభ్యులే ప్రభుత్వ ఆహార విధానాలను ఆ సమావేశంలో చాలా నిశితంగా దుయ్యబట్టారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి అత్యంత సంక్షోభితంగా వుందని వారు చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాన్ని ఖండించారు.

స్వయంగా తమ పక్షంవారే అలా అని చెబుతున్నా ముఖ్యమంత్రి సాహే మాత్రం తన పాత పాటే పాడుతున్నారు. పరిస్థితి అంతకూ కారణం కమ్యూనిస్టులదే నంటున్నారాయన.

కమ్యూనిస్టుపార్టీని వెంటనే నిషేధించాలంటూ ఆయన కేంద్ర హోం మంత్రికి లేఖ రాశాడట!

పార్టీ మీద నిషేధం లేదన్నమాటే గాని రాష్ట్ర ప్రభుత్వ ఆచరణలో, పార్టీని నిషేధించినట్లే వ్యవహరిస్తున్నది. రాష్ట్ర మంతటా పార్టీ నాయకులనూ కార్యకర్తలనూ అరెస్టు చేశారు. రాష్ట్ర, కేంద్ర, జిల్లా, తాలూకా పార్టీ కార్యాలయాలపైన గూండా పోలీసు దాడులూ సోదాలు జరిగాయి. పార్టీ కార్యకలాపాలు సాగటం అసాధ్యం చేసేందుకు ఉద్దేశ పూర్వకంగానే ప్రభుత్వం యీ చర్యలు జరుపుతున్నది.

ఈ ఆందోళనలో యిప్పటివరకు ప్రభుత్వం 2839 మందిని అరెస్టు చేసింది. అరెస్టయినవారిలో 300మందిని దేశరక్షణ చట్టం క్రింద డిటెన్ చేసింది. వీరిలో కమ్యూనిస్టు, యస్. యస్. పి. నాయకులు మొదలు సాధారణ కార్మికులు, విద్యార్థులు, యన్. జి. ఓ. లు సైతం వున్నారు. ఇవి ప్రభుత్వం చెబుతున్న లెక్కలు. నిజానికి జరిగిన అరెస్టులు నాలుగు వేలకు పైగా వుంటాయి. అవి యింకా కొనసాగుతూనే వున్నవి.

ఆహార సంక్షోభాన్ని పరిష్కరించకపోతే పరిస్థితి మరింత విషమించక తప్పదని ప్రభుత్వం గుర్తిస్తూవుంది. అయినా దొంగనిలవలను స్వాధీనం చేసుకొని అత్యవసర నిలవలను ఏర్పాటు చేసేటందుకు చర్య తీసుకుంటున్న దఖలా లేదు. [illegible] రాష్ట్రాన్ని ఈ సంక్షోభంనుండి బైటపడేసేటందుకు తోడ్పడండి అంటూ చీకటి వ్యాపారులకు విజ్ఞప్తులు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి అసహాయంగా రాష్ట్రం లోని ఆహార ధాన్య వ్యాపారులందరినీ సమావేశపరిచారు. ధాన్య నిలవలు కనీసం కొద్దిగా అన్నా ప్రభుత్వానికి ఇవ్వండంటూ వారిని ప్రాధేయ పడ్డారు. అధిక ధరలు ఆహార కొరత భరించలేకనే ప్రజలు తిరగ బడుతున్నారని చెప్పుకున్నారు.

'ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఘటనలు (మీ కందరికీ) కండ్లు తెరిపించాలి. ఆహార ధరలు అదుపులో పెట్టలేకపోతే సంఘ వ్యతిరేక శక్తులు అవకాశాన్ని వినియోగించుకుంటాయి. ఆ కారణంగా నిలవ చేసిన ఒక్కొక్క ధాన్యం గింజ కూడా ప్రమాదకరమైనది' అని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి యీ సహాయం కోసం మొర పెట్టుకోవడమే కన్పిస్తుంది. ఆహార ఆందోళన మీద నిరాక్షిణ్యంగా బలప్రయోగం సాగించిన ఆయనే అక్రమ నిలవలను బైటకుతీసేటందుకు గట్టిచర్యలు తీసుకోవడంగానీ రక్షణచట్టాన్ని ప్రయోగించడంగానీ చేయలేకపోయారు.

ముఖ్యమంత్రి మొరకు వర్తకులు లొంగిపోయి ఆయన ఎడ్ల సేకరణ వారు ఎలాంటి సహాయం ఇవ్వకపోగా ప్రభుత్వంతో సహకరించేటందుకు ఎదురు షరతులు పెట్టారు.

1. మండలాల మధ్య రవాణా మీద నిర్బంధాలు వుండరాదు.
2. కొందరు మిల్లర్లనూ టోకు వ్యాపారస్థులనూ ప్రభుత్వం తనకు ఏజంట్లుగా పెట్టుకోవాలి.
3. టోకు వ్యాపారస్థులకు బ్యాంకులనుండి బకోడిక రుణాలమీద ఆంక్షలు ఎత్తివేయాలి.
4. జిల్లాల మధ్య రవాణా నిర్బంధాలను ఎత్తివేయాలి అని వాదించారు.

—(న్యూఏజ్ నుండి)

అనిశ్చయంగా వున్న కళాశాలను కేంద్రంగా ప్రకటించాలని కేరళ ప్రభుత్వాన్ని కోరుతూ ఎర్నాకుళంలో అభివృద్ధి సమితి తీర్మానించింది.

వ్యాఖ్యలు-విమర్శలు

యోగశక్తి పరిశీలనకు భారత ప్రభుత్వ విరాళం

యోగ విద్యపై పరిశోధనలు జరిపే నిమిత్తం ఇక్కడి యోగ పరిశోధన సంస్థకు భారత ప్రభుత్వం లక్ష రూపాయల విరాళం మంజూరు చేసినదని న్యూఢిల్లీనుంచి 28 తేదీన ఒక వార్తను నాఫెన్ వార్తా సంస్థ ప్రచారం చేసింది.

దేశంలోని యోగులను గురించి వారు తమకు అలౌకిక శక్తులు కలవని చేసే ప్రకటనలను గురించి ఆ యోగసంస్థ త్వరలో సర్వే మొదలు పెడుతుందట! యోగశక్తిని విజ్ఞాన దృష్టితో పరిశీలించి, యోగశక్తులను దేశ శ్రేయస్సుకోసం వినియోగించడం ఆ సంస్థ ఆశయమట!

పై వార్తలో భారత ప్రభుత్వం నుండి లక్షరూపాయల విరాళాన్ని పొందిన ఆ సంస్థ పేరు లేదు. అది చేయబోతున్న పరిశోధనల వివరాలు ఎలా వున్నప్పటికీ భారతదేశం వంటి గొప్ప దేశం యొక్క సెక్యులర్ లౌకిక ప్రభుత్వం నుంచి లక్షరూపాయల గ్రాంటు గ్రహించడంతో దానికి 'మాంచి యోగం' పట్టిందనడంలో సందేహం లేదు.

ఇంతకీ ఏ మంత్రివర్గం ఆ యోగసంస్థకు లక్ష రూపాయల గ్రాంటును మంజూరు చేసిందో మనకు తెలియదు. ఏ శాస్త్రకారుడో లేదా ఏ సాంకేతిక నిపుణుడో 'యోగశక్తులను దేశ శ్రేయస్సు కోసం వినియోగించాలని' ఆ మంత్రిత్వశాఖకు సలహా ఇచ్చాడో పార్లమెంటు సభ్యులు తెలిసికొని యావత్ ప్రపంచానికి ప్రకటించటం అవసరం. భారత యోగుల "అలౌకిక శక్తి" ప్రజ్ఞావిశేషాలు ప్రపంచ ప్రజలందరికీ తెలిసి, భారత సెక్యులర్ ప్రభుత్వ కీర్తి కాంతులు దిగంతాలలో ప్రసరించగలవు!!

* * *

సైన్సు సాంకేతిక జ్ఞానం ఎంతోవృద్ధిపొందిన అణుయుగంలో మనం వున్నప్పటికీ భారతదేశంలో ఇంకా పిడకలతో వంట ఒండిపెట్టడం నాటి వ్యవసాయంలో వున్నందుకు కీర్తిశేషులు జవహర్లాల్ నెహ్రూ బాధను వ్యక్తపరచేవారు. మూఢనమ్మకాలను బూజు పట్టిన నిర్హేతుకమైన ఆచారాలను విడనాడి ఆధునిక శాస్త్రీయ విజ్ఞానాన్ని అలవరచుకోవాలని యువతరాన్ని హెచ్చరించుచుండేవారు.

కాని ఎంత నిర్హేతుకం, నిష్కారణమైనవైనప్పటికీ బూజుపట్టిన నమ్మకాలు సైతం చాదస్తంగానే పోవటంలేదు. అలాగే భారతప్రభుత్వంలో కీలకస్థానంలోవున్న పెద్ద మనుష్యులే కొందరు తాతలనాటి 'అలౌకిక శక్తులను' దేశశ్రేయస్సుకోసం వినియోగించడానికి ప్రయత్నించడం పరిపాటి అవుతుంది. ఆ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడంకూడ జరిగింది.

"పాణీవాలా మహరాజ్"

ఉదాహరణకు శ్రీ కె. ఎం. మున్షీ భారత ప్రభుత్వ ఆహారమంత్రిగా వున్నరోజులలో "పాణీవాలా మహరాజ్" అనే యోగపుంగవుణ్ణి చేరదీశారు. భూగర్భంలో ఎక్కడ నీరు వున్నదో అమ్మహాయోగి తనకున్న 'అలౌకిక శక్తి' ద్వారా కనిపెట్టగలడని మున్షీ నమ్మకం. అందుచేత ప్రభుత్వ ఖర్చుతో అతణ్ణి వివిధ ప్రాంతాలకు తిప్పించారు. మొదట్లో ఆయన శక్తి సామర్థ్యాలను గురించి అతిశయోక్తులతో పత్రికా ప్రచారం కూడా సాగిపోయింది. కాని తీరా చూస్తే ఫలితం శూన్యం!

అందుచేతనే కొంతకాలం తర్వాత "పాణీవాలా మహరాజ్" ఏమయ్యాడో ఎవరికీ తెలియదు. కిమిన్నాస్తి. బహుళ ప్రచారం చేసిన పత్రికలు కాని అతని "అలౌకికశక్తిని" కీర్తించిన మాజీ ఆహారమంత్రి శ్రీ మున్షీ మహాశయులు గాని ఆ పేరే యెత్తలేదు. ఆ బూజుపట్టిన పరిశోధనలకు ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టిందో ప్రజలసొమ్ము ఎంత దుర్వినియోగమయిపోయిందో పుణ్యాత్ములెవరూ చెప్పలేదు.

భూగర్భంలో ఏయే ఖనిజాలు దాగి వున్నాయో, నేటిని లాభప్రదంగా వినియోగించుకోవచ్చునో తెలిసికోగల విజ్ఞానాన్ని సాంకేతిక సాధనాలను ఇప్పటికే శాస్త్రకారులు కనిపెట్టారు. వాటిని వినియోగించుకొని మన దేశంలో సైతం చమురు పరిశ్రమ విస్తరిస్తున్నది. వ్యవసాయాభివృద్ధికి నూతులు, గొట్టపు బావులు వగైరా ఏర్పాటవుతున్నాయి. కాని ఆధునిక సాంకేతిక విజ్ఞానం సాధించిన మహత్తర విజయాలను కండ్లారా చూస్తున్నవారే "పాణీవాలా మహరాజ్" వంటి సందేహాస్పదమైన "అలౌకికశక్తిని" తాము విశ్వసించడమే కాక ఆ మూఢ నమ్మకాలనే ప్రచారం చేసేందుకు ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడమే అన్నిటికంటె మహాద్రోహం!!

'సాధూ సమాజ్'

ఇలాంటి విచిత్ర ప్రచారాన్నే కొంతకాలం క్రిందట భారత హోంశాఖా మంత్రి శ్రీ నందా చేశారు. దేశ సౌభాగ్యాన్ని పెంచేందుకు సన్యాసుల, సాధువుల బైరాగుల సహకారం సంపాదించేందుకు ఒక సంస్థను స్థాపించారు. దానికి "సాధూ సమాజ్" అని నామకరణం చేశారు.

తమ కేదో 'అలౌకిక శక్తులు మహత్యం వుందని' ప్రజలను మభ్యపెడుతూ విభూతి మెక్కుతుంటూ దేశాటనం చేయడం సాధు సన్యాసులకు, బైరాగులకు పరిపాటి. వాళ్లలో అత్యధిక సంఖ్యాకులు, పరాన్నభుక్కులు, సోమరులు. సాముద్రిక శాస్త్రం తెలుసనో గతాగతాలను చెప్పగలమనో దివ్య వైద్యం వచ్చునో ప్రగల్భాలు చెబుతూ ప్రజలను మోసపుచ్చి తమజీవయాత్ర గడుపుకుంటారు. అలాంటి వారిని ఏదైనా వృత్తి చూసి పని చేయించగలిగితే సోమరులను పోషించే భారం సమాజానికి ప్రజలకు తప్పుతుంది.

కాని శ్రీ నందాగారి 'సాధూ సమాజ్' అలాంటి కృషి ఏమాత్రం చేసినట్లు కన్పించదు. చిన్నపుడు తానే సాధువుల్లో కలవాలనే ఆకాంక్ష నందాకి వుండేదన్న గాధ ఒకటి వుంది. అదెంతవరకు నిజమో మనకు తెలియదు. దేశ సంపద పెంచడానికి సాధువులను వినియోగించగలననే నమ్మకం మాత్రం శ్రీనందాకి వుందని సాధూ సమాజ్ నిర్మాణంవల్ల మనకు బోధ పడుతుంది.

కాని విచిత్రమేమంటే మొదట్లో 'సాధూ సమాజాన్ని' గురించి పత్రికలు బహుళ ప్రచారం చేశాయి. సభలు సమావేశాలను గురించి, నందాజీలాంటి మహామంత్రి హాజరయ్యారని వార్తలుమాత్రం వచ్చాయి. ఐతే అదంతా ఆరంభ శూరత్వంగానే కన్పించింది. దీనికి తీరా నందాగారి 'సాధూసమాజ్' సాధించిన ఘనకార్యమేమిటో ఎవరికీ తెలియదు. అంతా [illegible] అనుమానించవలసి వస్తుంది.

"పాణీవాలా మహరాజ్" మహత్యం కనుమరుగైపోయింది. "సాధూసమాజ్" ఉత్పత్తి చేసిన సౌభాగ్యం దేవతావస్త్రాలవలె సాధువులకు కన్పించడంలేదు. యోగుల "అలౌకిక శక్తుల" పరిశోధన ఫలితాలు కూడా అంతే కావచ్చు.

ఐతే [illegible] పురిటికంపు పోలేదన్న చందంగా 'సెక్యులర్ స్టేటు' చెప్పుకొంటున్న కేంద్ర ప్రభుత్వంలోని పేరు తెలియని మంత్రి వర్యులు గ్రాంటుచేసిన లక్షరూపాయల విరాళం మాత్రం ఆ యోగి నరసింహస్వామి గొంతులో పోసిన పానకంవలె గుటకాయస్వాహా అవుతుందనేది మాత్రం పరమ సత్యం!!!

పాపం శమించుగాక!!

[సత్యాన్వేషి]

హనోయ్ శాంతి సూచనలు?

వాషింగ్టన్ లో వదంతి

వాషింగ్టన్ ఆగస్టు 29

వియత్నామ్ సమస్యపై శాంతి సూచనలను కొందరిద్వారా హనోయ్ అమెరికాకు పంపుతున్నదన్న వదంతులు వాషింగ్టన్ లో ప్రబలంగా వినవస్తున్నాయి.

ఒక యూరోపియన్ ప్రొఫెసర్ ద్వారా గత సోమవారంనాడు యూరప్ లోని ఉత్తర వియత్నామ్ అనధికార ప్రతినిధి శాంతి సూచనలను అమెరికాకు పంపించాడట.

దక్షిణ వియత్నామ్ తన భవిష్యత్తును స్వేచ్ఛగా నిర్ణయించుకోడానికి అమెరికా చిత్తశుద్ధితో అంగీకరిస్తున్న పక్షంలో వియత్నామ్ సంఘర్షణను శాంతియుతంగా పరిష్కరించడం సాధ్యమేనని ఆ అనధికార ప్రతినిధి సూచించాడట.

భారీ యుద్ధ విమానాలచే తిరిగి అగ్నివర్షం

సైగాన్ ఆగస్టు 29

దక్షిణ వియత్నామ్ లోని గెరిల్లా స్థావరంగా భావించబడుతున్న "వార్ జోన్ డి" ప్రాంతంపై అమెరికా బి-52 బాంబరు విమానాలు తిరిగి పెద్ద ఎత్తున అగ్నివర్షం కురిపించాయి. ఈ ప్రాంతంపై మొన్ననే బి 52 బాంబరులు అగ్నివర్షం కురిపించినసంగతి పాఠకులకు విదితమే.

సరిహద్దు గాంధీకి భారత్ ఆహ్వానం

కాబూల్ లో ధృవీకరణ

కరాచీ ఆగస్టు 29

భారతదేశం సందర్శించవలసిందిగా తనకు ఆహ్వానం అందినమాట నిజమేనని [illegible] సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ నిన్న కాబూల్ లో ధృవపరిచారు.

ప్రస్తుతం ఆయన కాబూల్ లో విశ్రాంతి తీసుకుంటున్నారు.

'పంచవర్ష ప్రణాళికను ఏ దేశమూ పోషించే సమస్య లేదు'

టి. టి. కె. అశోక్ మెహతాల ప్రకటన

బెంగుళూరు ఆగస్టు 28

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తయారుచేసిన రాష్ట్ర ప్రణాళికల పెట్టుబడుల మొత్తం 19 వేల కోట్లు అని ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ ప్రకటించారు.

అయితే, ఈ మొత్తానికి సరిపడిన వనరులను రాష్ట్ర ప్రభుత్వాలు చూపించలేక పోతున్నాయని ఆయన అన్నారు.

కనుక రాష్ట్ర ప్రభుత్వాలు లభ్యమయ్యే వనరులను బట్టి వాటిలో తమ ప్రణాళికలను రూపొందించాలని ఆయన అన్నారు.

'సాగదీయడానికి రబ్బరుకాదు'

పంచవర్ష ప్రణాళికను పంచవర్ష ప్రణాళికగా పాటించవలసినదేనని ఈనాటి సమావేశంపై కేంద్రఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేనిక్కడ విలేకరులతో చెప్పుతూ ప్రణాళికను సాగదీయడానికి ప్రణాళిక ఇనుపరబ్బరుకాదు అని చమత్కరించారు.

పంచవర్ష ప్రణాళికను పంచవర్ష ప్రణాళికగా పాటించవలసిన సమస్య లేదు అన్న ఆంశాన్ని శ్రీ అశోక్ మెహతా కూడా ఉద్ఘాటించారు.

మద్రాసు మైసూరు కేరళ రాష్ట్రాల నాలవ ప్రణాళికలను గురించి చర్చించడానికి ఇక్కడ ఏర్పాటయిన దక్షిణ రాష్ట్రాల సమావేశంలో టి. టి. కె. అశోక్ మెహతా లిద్దరు పాల్గొన్నారు.

ఈ సమావేశంనుంచి సొంతపాటున అధిక ప్రణాళిక మిగిలిపోయిందని శ్రీ టి టి కె అన్నారు.

శ్రీ మసాని ధోరణి ఎవరి ప్రయోజనాలకు అనుకూలం?

స్వతంత్ర పార్టీ నాయకుడు మినూ మసాని రాహువు (రాజకీయాల విషయంలో) బాగుండలేదు. కచ్ వివాదంలోనే అనుకుంటే కాశ్మీర్ సమస్య విషయంలో కూడా అదే అయ్యింది. రాజ్ కోట్ ఉపఎన్నికలో తాము బలపరచిన మిత్రులకు మసాని పోటీయే కంటకప్రాయంగా తయారయ్యింది.

మసాని పోటీచేసిన రాజ్ కోట్ లోక్ సభ నియోజక వర్గంలో పరిస్థితులు ఏమీ బాగుండలేదు. వీడో కూడా [illegible] అయిన పాకిస్తాన్ పట్ల స్వతంత్రపార్టీ నాయకుని వైఖరి నియోజకవర్గ ప్రజలకు నచ్చలేదు.

రాజ్ కోట్ లో పునాదులు కదలుటతో ఎలాగయినా సడలిపోతున్న పట్టును నిలబెట్టుకోవడానికి వెళ్ళిన మసానికి ఆశాభంగమే ఎదురయ్యింది.

కచ్ సరిహద్దులపై పాకిస్తాన్ దాడి జరిపి నప్పుడు మసాని కందుకూరుగారిలో(?) వచ్చారు. భారత భూభాగం పాకిస్తాన్ కు దానం చేయాలనే ఒక నాయకుడిని" ప్రజలు తిరగ బాటు చేశారని వార్తలు వచ్చాయి. కచ్ సరిహద్దుపై పాకిస్తాన్ జరిపిన దురాక్రమణను అడ్డుకుంటారా లేదా అని మసానిని నిలదీసి అడిగే స్థితి వచ్చింది.

మసానిని గట్టిగా నిలవేసే అయన అనుచరులే తిరుగుబాటు సిద్ధమయ్యారు. ఈ సారి మసానీ ఈ నియోజకవర్గంలో పోటీ చేయడానికి వీలులేదని, స్వతంత్రపార్టీ కార్యకర్తలు గట్టిగా చెప్పారు. రాజ్ కోట్ ఏరియా పార్టీ నాయకత్వంలో కొంతమంది కార్యకర్తల అభిప్రాయతో ఏకీభవించారు.

"సూత్రబద్ధమైన మనిషి కావటంవలన మసాని అంతటితో ఈ సమస్యను తన సూత్రాలను మార్చుకోలేదు. అందువల తన సంచార కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, బహిరంగసభలో పార్టీ కార్యకర్తల సమావేశంలో తన సహజ రీతిలో ప్రసంగాలు సాగించారు. అయితే పరిస్థితి రాజ్ కోట్ వచ్చినతర్వాత పునరావృత్తమయ్యింది.

మళ్ళా ఈ తడవ కంటూ ఎదురుదెబ్బ. వదే కాంగ్రెస్ ఉపఎన్నికనట్లు మాటాడినప్పుడు షేక్ అబ్దుల్లా అరెస్టు చేసిన తరువాత నిర్బంధంలో వుండగా తీసుకున్న ఆయన వైఖరి మసానికి ఎదురయ్యింది.

అన్నిటి కంటే అతిరిక్తమైన స్థితి కాశ్మీర్ లోకి పాకిస్తాన్ సాయుధ చొరబాటు దారులు చొరబడిన ఈ సమయంలో ఎదురయ్యింది. ఆయన అయన రాజకీయాలు ఈ తరుణంలో పరీక్ష ఎదురయ్యింది. తటస్థ వైఖరి అవలంబిస్తూ ఆయనకు కొత్త ఇబ్బందులు కొత్తరకం ఇబ్బందులు ఏర్పడినవి.

కాశ్మీర్ విషయంలో గతం నుంచి ఆయన మెదడు లోకి చొచ్చుకొని పోయిన భావాలను లోకసభలో ప్రసంగంలో ఇలాగే అయన ఇటీవల వెలిబుచ్చిన అభిప్రాయాలు ఈ తరహా భావాలను వ్యక్తంచేశాయి.

'వియత్నాంలో అమెరికా విధానాన్ని భారత దేశ సమర్థించిన దుర్మార్గపు ఫలితంగా కాశ్మీర్ లో పాకిస్తాన్ సైనికుల అక్రమ ప్రవేశం జరిగిందని' అని ఆయన చెప్పారు.

తటస్థ విదేశాంగ విధానాన్ని దుమ్మెత్తి పోస్తూ, పాక్ సాయుధ దళాలను కాశ్మీర్ లో మన సైనిక సామర్థ్యం పొందిన తర్వాత ఏయక్ కాంగ్ గెరిల్లాలతో పోల్చారు.

తటస్థ విధానాలవల్ల భారతదేశ ప్రతిష్టకి ఎంత దెబ్బతగిలిందో బహిరంగా ఆయన ఊరూరా చెప్పుతున్నారు. కాశ్మీర్ లో ప్రవేశించిన పాకిస్తాన్ సాయుధ చొరబాటుదారులను వియత్ కాంగ్ స్వాతంత్ర్య యోధులతో సరిపోల్చడం భారతదేశాన్ని దేనితో పోల్చిచెప్పుతుందోననే ఊహా ఆయనకు వచ్చిందా?

మరో మెరుపులాంటి కొత్త ఆరోపణ మసానీకి తట్టింది. పశ్చిమ దేశాల సాయంతో భారతదేశం వెల్లడయితే పాకిస్తాన్ కు భారత దేశం తమ్ముడంటూ ఎదుర్కొనవలసి ఈ మెరుపు ఆరోపణ తగ్గనే మసాని మార్చాడు.

ఈ సూచనకు కూడ మసానీ కొంత మెరుగు అద్దుతున్నారా? కాశ్మీర్ సమస్యను సృష్టించిన పశ్చిమ దేశాలు ప్రయోజనాలే సన్నసంగతి తెలియనిదా? కాశ్మీర్ సమస్యను ఆసరాగా చేసుకొని తెరవెనుక వుండి రగుల్చుతున్నది ఎవరు?

కాశ్మీర్ సమస్య ఈ నాడు తరించడానికి అమెరికా పూర్తిగా సహకరిస్తోందని చెప్పడానికి అనేక దాఖలాలు చూపవచ్చు.

అమెరికా అధికారవర్గాలకు సంతసాదే న్యూయార్క్ టైమ్స్ 1953 జులై 8 వ తేదీన ఒక వ్యాసం ప్రచురించింది. అమెరికా తన పన్నాగంలో వుండే షేక్ అబ్దుల్లా నాయకత్వాన స్వతంత్ర కాశ్మీర్" ఏర్పాటు పథకాన్ని గురించి ఆలోచన న్యూయార్క్ టైమ్స్ ఒక వ్యాసంకూడా ప్రచురించింది.

ఈవ్యాసంలో పేర్కొన్న పథకంప్రకారం కాశ్మీర్ ను మూడు మండలాలుగా విభజించాలి. మొదటి మండలం జమ్మూ. అది ప్రాంతాలు భారత దేశంలో వుంటాయి. ఉత్తర భాగంలోని గిల్గిట్, ఇతర సరిహద్దుల లోని పాక్ ఆక్రమిత భూభాగాలు పాకిస్తాన్ లో వుంటాయి.

ఇక మూడవ మండలం మయిన "కాశ్మీర్ లోయ" అంతర్జాతీయ కంట్రోలు క్రింద ఉండాలి. ఇందుకు భారత, పాకిస్తాన్లు అంగీకరించకపోతే షేక్ అబ్దుల్లా, గులాం అబ్బాస్ నాయకత్వాన పాక్షికంగా స్వతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి.

ఈ ప్రాంతం చివరకు ఏ దేశంలో చేరటానికి నిశ్చయించుకుంటుందనే విషయంలో ఏమీయుం లేకుండా 10 సంవత్సరాలపాటు ఆ పాత తటస్థీకరణకు గ్యారంటీ ఇవ్వాలి.

1953 లో అప్పటి అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ భారత - పాకిస్తాన్ దేశాలను సందర్శించిన సందర్భంలో, ఈ పథకాన్ని భారతదేశంపై రుద్దడానికి యత్నించాడు. ఈ విషయాన్ని కూడా న్యూయార్క్ టైమ్స్ వ్రాసింది.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి డలెస్ ఒకమార్గాన్ని సూచించినట్లు భారత రాజధానిలో వినవస్తూవున్నదని న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఢిల్లీ విలేకరి అప్పుడు వ్రాశాడు.

దీని తర్వాత కూడా అమెరికా వారి స్వతంత్ర కాశ్మీర్" పథకాన్ని గురించి న్యూయార్క్ టైమ్స్ తన ప్రచారాన్ని మానలేదు.

"కాశ్మీర్ లోయ ప్రాంతం, అత్యంత సంపన్న వంతమయిన భూభాగం" అంటూ న్యూయార్క్ టైమ్స్ లో దాని వేసిందికూడా.

'స్వతంత్ర కాశ్మీర్'అనే ఊహా అబ్దుల్లాకు కలిగించి ఆ దుశ్చర్యకు ఆయన పథకాన్ని రచించింది అమెరికా విదేశాంగ శాఖ. అది. దీనిని బట్టి స్పష్టమవుతోంది ఈ తటస్థ పరిణామంటి కాశ్మీర్ సమస్య కాని అమెరికా సహకారంతో కాశ్మీర్ ను రక్షించుదామంటాడు మసానీ ప్రభువు.

—(న్యూఏజ్ నుండి)

హైదరాబాద్ మేయర్ గా రెండవదఫా మహిళ ఎన్నిక

హైదరాబాద్ ఆగస్టు 28

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి(కాంగ్రెస్) ఎన్నికయ్యారు. శ్రీ రెహ్మత్ అలీ (కాంగ్రెస్) డిప్యూటీ మేయర్ గా ఎన్నికయ్యారు.

మేయర్ పదవికి శ్రీమతి పుల్లారెడ్డితో పోటీ చేసిన, శ్రీ ఇ. వి. పద్మనాభన్ కు 17, శ్రీ గణేశ్ సింగుకు 2 ఓటు వచ్చాయి. శ్రీమతి పుల్లారెడ్డికి 58 ఓట్లు వచ్చాయి.

డిప్యూటీ మేయరుగా ఎన్నికైన శ్రీ రెహ్మత్ అలీకి 56 ఓట్లు రాగా అయనతో పోటీ చేసిన శ్రీ రామచంద్ర జైస్వాల్ (ఇండిపెండెంట్) కు 14 శ్రీ జె వెంకటేశం (సోషలిస్టు) 7 ఓటు వచ్చాయి.

మహిళ హైదరాబాద్ నగర మేయర్ గా ఎన్నికకావడం ఇది రెండవదఫా 963 64 లో శ్రీమతి ఎంకుదినీదేవి హైదరాబాద్ నగరప్రథమ మహిళా మేయరుగా ఎన్నికయ్యారు.

సరిహద్దు ప్రాంతాలలో జనసంఘ్ పతినిధివర్గం

జమ్ము, ఆగస్టు 28

శ్రీ ఎ బి వాజ్ పాయ్ నాయకత్వాన ఇద్దరు సభ్యులుగల జనసంఘ్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం సరిహద్దు ప్రాంతాలలో నిన్నటి నుంచి పర్యటన ప్రారంభించింది.

పాకిస్తాన్ దురాక్రమణదారులు చొరబాటులో సరిహద్దు గ్రామాలకు కలుగుతున్న దెబ్బ సాహసాలను వాజ్ పాయ్ ప్రశంసించారు. సరిహద్దు ప్రాంతాల ప్రజలకు ఆయుధాలు ఇవ్వాలని ఆయన అన్నారు.

బెంగుళూరులో

ప్రభుత్వ పారిశ్రామిక సంస్థల్లోని ఉద్యోగుల ప్రత్యక్ష కార్యాచరణ

బెంగుళూరు ఆగస్టు 29

బెంగుళూరులో ప్రభుత్వ రంగంలోని ఉద్యోగులు తమ కోర్కెల సాధనకై ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకొన్నారు.

ప్రత్యక్ష కార్యాచరణలో మొదటి దశగా ఆగస్టు 18 న వేలాది ఉద్యోగులు ఒక అరగంట ఆలస్యంగా పనిలో ప్రవేశించారు.

"హిందూస్తాన్ ఎయిరోనాటిక్స్"లోని 18 వేల మంది ఉద్యోగులు 'భారత్ ఎలక్ట్రానిక్స్'లోని 10 వేల మంది, 'భారత్ ఎర్త్ మూవర్స్' లోని 4వేల మంది ఉద్యోగులు ఆగస్టు 18 న అరగంట ఆలస్యంగా పనిలో ప్రవేశించే ఉద్యమంలో పాల్గొన్నారు.

హిందుస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ ఈ ఉద్యమం పాక్షికంగా జరిగినప్పటికీ హెచ్. ఎ. ఎల్. బి. ఇ. యల్. బి. ఇ. యమ్. ఎల్ ఫ్యాక్టరీలలో ఈ ఉద్యమం నూటికి నూరుపాళ్లు జయప్రదంగా జరిగింది.

పై మూడు ఫ్యాక్టరీలలోని ఉద్యోగులు ఆగోజు పనిలో ప్రవేశించే ముందుగా ఆయా ఫ్యాక్టరీల ఎదుట పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు.

10 నెలలుగా ఉద్యోగులు తమ కోర్కెలను అంగీకరించవలసిందిగా విజ్ఞప్తులు చేస్తున్నా లెక్కచేయకుండా, సమస్యల పరిష్కారాన్ని వాయిదా వేస్తున్న మేనేజిమెంటు వైఖరికి నిరసనగా ప్రభుత్వరంగంలోని ఫ్యాక్టరీల కార్మికసంఘాల సంయుక్తమండలి పిలుపు ననుసరించి ఈ ఉద్యమం ప్రారంభించడం జరిగింది.

ప్రభుత్వరంగంలోని పారిశ్రామిక సంస్థలలో పనిచేస్తున్న వేలాది ఉద్యోగులు గతంలో జూన్ 21 నుంచి 23 వరకు సామూహిక నిరాహారదీక్షలు, జూన్ 23 న పెద్ద ఎత్తున ప్రదర్శన జరిపిన విషయం ఈ సందర్భంలో పేర్కొనటం సముచితం.

ఈ విధంగా వివిధ పారిశ్రామిక సంస్థలలోని ఉద్యోగులు సంఘీభావం ప్రదర్శించి, ఐక్య కార్యాచరణ ప్రారంభించిన తర్వాత హెచ్. ఎ. యల్. బి. ఇ. యల్. బి. ఇ. యం. యల్. ఫ్యాక్టరీల మేనేజిమెంట్లు సంప్రదింపులకు దిగివచ్చాయి. అయితే అవి సంప్రదింపులు ఒక ఫార్సుగా తయారైనాయి. వాటివల్ల ఏ మాత్రం ప్రయోజనం లేకపోయింది.

ఈ సంస్థల ఉద్యోగుల డిమాండ్లు: సహాయాన్ని ఇవ్వాలని. జీవనవ్యయసూచీ కనుగుణంగా కరువుభత్యం నిర్ణయం చేయాలి. ఇంటి అద్దె అలవెన్సు సిటీ కాంపెన్సేటరీ అలవెన్సుల కోసం ఇవ్వాలని యూనియన్లు కోరుతున్నాయి. ట్రిబ్యునల్ నిర్ణయం చేసేవరకు తాత్కాలిక సహాయం చేయాలని కోరారు. వారు ఇతర కోర్కెలు కూడా కోరుతున్నారు.

అణ్వాయుధ నిషేధానికి అన్ని దేశాలూ అంగీకరించాలి

వియత్నామ్‌పై అణుబాంబుల ప్రమాదం దృష్ట్యా జరాప్కిన్ విజ్ఞప్తి

జెనీవా, ఆగస్టు 28

అమెరికా వియత్నామ్‌లో అణ్వాయుధాలను ప్రయోగించే అవకాశాన్ని వదులుకోనందున ప్రమాదం మరీ హెచ్చిందనీ, అందుచే అణ్వాయుధాలను నిషేధించడానికి అన్ని దేశాలూ అంగీకరించవలసిందనీ నిరాయుధీకరణ మహాసభలోని సోవియట్ ప్రతినిధి జరాప్కిన్ నేడు విజ్ఞప్తిచేశారు. "కార్మికవాణి" అనే బ్రిటిష్ కార్మిక పార్టీ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన "అన్ని దేశాలు అణ్వాయుధాలను నిషేధించడానికి అంగీకరించవలసిందిగా" సోవియట్ సూచించిందని తెలియ చేశారు.

జరాప్కిన్ ఇంకా ఇలా అన్నారు

"వియత్నాం దేశీయులపైన ఇతర సందర్భాలలోను, అమెరికాకు బుద్ధిపుట్టినప్పుడు అణ్వాయుధాలను ఉపయోగించే అవకాశాన్ని తమ దేశం వదులుకోలేదని అమెరికా రక్షణ మంత్రి రాబర్ట్ మెక్‌నమారా చెప్పిన దృష్ట్యా, ఈ చర్య మరింత త్వరగా జరగవలసిన అవసరం వుంది.

ప్రస్తుత నిరాయుధీకరణ మహాసభను గురించి చెబుతూ అన్ని పక్షాలూ సహృదయత చూపి, ఒడంబడికకు రావాలనే కాంక్షను ప్రదర్శిస్తే, అప్పుడు విజయం లభించగలదని అన్నారు.

కేరళలో ఆందోళన నిలుపుదల

సామూహిక పికెటింగ్: 550 మంది అరెస్టు

తిరువనంతపురం ఆగస్టు 28

డిటెన్యూల విడుదలను కోరుతూ కేరళలో నేడు రాష్ట్ర వ్యాపితంగా 4480మంది వాలంటీర్లు ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్ జరిపారు.

ఈ నెల 5 వ తేదీ నుండీ ప్రారంభమైన ఈ ఆందోళన కార్యక్రమం నేటి సామూహిక పికెటింగ్‌తో విరమించబడింది.

రాష్ట్ర వ్యాపితంగా పికెటింగ్ జరిపిన వారిలో 4260 మందిని పోలీసులు తొలగించారు 550 మందిని కోర్టుల ముందు హాజరు పరచి మిగిలిన వారిని విడుదలచేశారు.

నేటి సామూహిక పికెటింగ్‌లో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో కంటె కన్ననూర్ జిల్లాలో ఎక్కువ మంది వాలంటీర్లు పికెటింగ్ జరిపారు. ఈ జిల్లాలో 2184 మంది, తిరువనంతపురంలో 104 మంది, క్విలన్‌లో 68 మంది, అలెప్పీలో 76 మంది, కొట్టాయంలో 342, ఎర్నాకులం 321, త్రిచూర 188, పాల్ఘాట్ 504, కోజికోడ్‌లో 875 మంది పికెటింగ్‌లో పాల్గొన్నారు.

"డిటెన్యూలను విడుదల చేయాలి" "ప్రెసిడెంటు పరిపాలన అంతం కావాలి" అంటూ నినాదాలిస్తు వాలంటీర్లు ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్ జరిపారు

నాలుగురోజులపాటు జరిగిన ఈ పికెటింగ్ ఉద్యమంలో రాష్ట్రవ్యాపితంగా మొత్తం 7600 మంది వాలంటీర్లు పాల్గొన్నారు వీరిలో 7100 మందిని పోలీసులు తొలగించారు. 2750 మందిని కోర్టులలో హాజరుపరిచి మిగిలినవారిని విడుదలచేశారు

విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల జీతాలు పెంచాలి

డా॥ డి. యస్. కొఠారి స్పష్టీకరణ

కలకత్తా, ఆగస్టు 28

దేశంలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుడు ముఖ్య వ్యక్తియనీ అతని జీతం కూడా అత్యంత ప్రముఖమైన విషయమనీ విద్యా సంఘం అధ్యక్షులు డా॥ డి. యస్. కొఠారి నేడిక్కడ చెప్పారు.

డా॥ కొఠారి విద్యా సంఘంలోని ఇతర సభ్యులు పశ్చిమ బెంగాల్‌లోని విద్యా సంస్థలను గత వారం రోజులుగా సందర్శిస్తున్నారు. వారి కార్యక్రమం నేటితో ముగిసింది.

గత కొంది సంవత్సరాలుగా విద్యారంగం ఎంతో విస్తృతిపొందిందనీ, కాని విద్యలో పటిష్టత తగ్గిందనీ, అందుకు సుశిక్షితులైన ఉపాధ్యాయుల కొరతే కారణమనీ విద్యలో గుణాత్మకమైన అభివృద్ధి సాధించాలంటే ఉపాధ్యాయుల జీతాలను పెంచడంకూడా ఒక ముఖ్యమైన చర్యఅనీ డా॥ కొఠారి పత్రికా గోష్ఠిలో చెప్పారు

ఎగుమతులలో మోసం జేసేవారిపై కఠిన చర్యలు

న్యూఢిల్లీ ఆగస్టు 27

ఎగుమతుల సందర్భాలలో ఇన్‌వాయిస్‌ల మీద వస్తువుల విలువకన్నా ఎక్కువ మొత్తాలను వేస్తున్నవారిపై కఠినచర్యలు తీసుకునే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడిక్కడ ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటు సంప్రదింపుల కమిటీకి కేంద్ర ఆర్థికశాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తెలియజేశారు.

ఈలాంటి కేసులలో నేరస్థులను ప్రాసిక్యూట్ చేసుకోవటం, వస్తువుల విలువకన్నా అవసరమయితే 5 రెట్లుగా ఉండే మొత్తాలను కూడా జరిమానాగా విధించడం రెండు సంవత్సరాలు జైలుశిక్ష విధించటం కొన్ని సందర్భాలలో జరిమానా, జైలుశిక్ష రెండూ విధించవచ్చునని ఆయన చెప్పారు ప్రస్తుతం ఇలాంటి కేసులలో వేయి రూపాయలకన్నా అధికంగా జరిమానా విధించటానికి వీల్లేదు

'స్వాతంత్ర్య పరిరక్షణకు దేశప్రజల సహకారం'

సాదిక్ ఉద్బోధన

శ్రీ నగర్, ఆగస్టు 28

కాశ్మీర్ ప్రజానీకం గత 18 సంవత్సరాలలో పాకిస్తాన్‌నుండి రెండవ పర్యాయం దురాక్రమణ దాడిని ఎదుర్కొంటున్నారని కాశ్మీర్ ముఖ్య మంత్రి శ్రీ సాదిక్ నేడిక్కడ అన్నారు.

దేశ సమగ్రతనూ, స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకొనేందుకు మనం సాగిస్తున్న పోరాటంలో మనదేశ ప్రజలందరి సహకారం, సమర్థన కోసం మనం ఎదురుచూస్తున్నాం" అని ఆయన 15 మంది మహారాష్ట్ర ముస్లిం నాయకులు పంపిన సందేశానికి జవాబిస్తూ పేర్కొన్నారు

పాక్ సైనిక బలగాలు కాశ్మీరులో అక్రమంగా ప్రవేశించడం మొత్తం ఉపఖండంలోనే శాంతికి విఘాతం కలిగించిందనీ, న్యాయంగా ఆలోచించే ప్రతి ఒక్కరూ పాక్ దుస్సాహసికుల చర్యలన్నిటినీ ఖండించాలని ఈ ముస్లిం నాయకులు తమ సందేశంలో పేర్కొన్నారు

వీరికి సమాధానం ఇస్తూ 'పాకిస్తాన్ కల్పించిన ప్రమాదానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని ప్రత్యేకించి ముస్లింలలో సమీకరించడంలో మీరూ మీ సహచరులూ తీవ్రమైన కృషి చేస్తారనడంలో నాకెట్టి సందేహం లేదు' అని సాదిక్ పేర్కొన్నారు.

శ్రీనగర్ వద్ద పోలీస్ స్టేషన్‌పై పాక్ దుండగుల దాడి

ఒక కానిస్టేబుల్ మృతి

శ్రీనగర్ ఆగస్టు 28

శ్రీనగర్‌కు నైరుతిగా కొన్ని మైళ్ళ దూరంలోఉన్న ఒక పోలీసు స్టేషన్‌పై కొంతమంది పాక్ దుండగులు గత రాత్రి దాడిచేసి ఒక కానిస్టేబుల్‌ను చంపివేశారు మరొకరిని గాయపరిచారు

ఈ దుండగులు హఠాత్తుగా దాడిచేసి డ్యూటీలోవున్న కానిస్టేబుల్‌పై కాల్పులు సాగించారు నిద్రపోతున్న మరొక పోలీసును అమానుషంగా [illegible] అధికార ప్రతినిధి నేడు పత్రికల వారికి చెప్పారు

ఈ కాల్పులు విన్నతోడనే సమీపంలోగల రక్షణ దళాలు హుటాహుటిని ఆ ప్రాంతానికి వచ్చాయని, దానితో దుండగులు పారిపోయారని ఆ ప్రతినిధి చెప్పారు

ఈ పాక్ దుండగులను భారత సైనిక బలాలు వెన్నంటి తరుముతున్నాయి.

"నా నిర్ణయానికి తిరుగులేదు": సంత్ ఫతేసింగ్ పట్టుదల

అమృతసర్, ఆగస్టు 28

"సంప్రదించవలసినది ఇంకా మిగిలిందేమీ లేదు. నా ఆశయం కోసం నేను త్యాగం చేయడానికి సిద్ధంగా వున్నాను ఆ తరువాత మిగతా కార్యక్రమం అంతా ఎదుటివారిదే నా కోర్కె తీరేవరకు నేను నిరాహారదీక్షనూ ఆత్మాహుతి నిర్ణయాన్ని వదులుకొనే సమస్యలేదు అని పంజాబీసుబా ఆందోళన గురించి సంత్ ఫతేసింగ్ తన నిర్ణయాన్ని నేడు ప్రకటించారు

కాశ్మీర్ సమస్య చిన్నదే. అది 18 యేండ్లుగా నడుస్తూవున్నదే. దరిమిలాను రక్షించడానికి సైన్యం వుండనేవుంది అన్నారాయన.

"నా ఆశయం పంజాబీసుబా సిక్కుల స్వయం నిర్ణయాధికారం కావాలనే వాదంతో నాకు సంబంధంలేదు మిగతా రాష్ట్రాలవలెనే పంజాబీసుబా భారత్ అంతర్భాగంగా వుంటుంది." అని ఆయన చెప్పారు.

తనతోపాటు మరో వందమంది గూడా యీ ఆశయ సాధనకోసం ఆత్మాహుతికి సంసిద్ధత తెలియజేశారు ఆయన వెల్లడించారు.

'నేను అగ్నిప్రవేశం చేసిన రోజునే వారు గూడా అదే చేయరాదని వారికి చెప్పాను నా తదనంతరం ఆ ఉద్యమం నడపగలవారని వారికి [illegible] కొందరు అన్యమతాలవారు గూడా యీ దీక్షకు సిద్ధపడ్డారు వారిలో కొందరు స్త్రీలు కూడా వున్నారు అని ఆయన చెప్పారు.

సన్నాహం

సెప్టెంబరు పదవతేదీనుండి ప్రారంభించే నిరాహారదీక్షకోసం ఆయన యిప్పటినుండే సిద్ధపడుతున్నారు. నిరాహార దీక్ష జరిపే రోజుల్లో తాను ఉడుకబెట్టిన నీరు మాత్రమే తీసుకుంటాననీ మధుమేహానికి వాడే మందు సైతం విసర్జించగలనని ఆయన చెప్పారు.

ఆయన మధుమేహంతోబాధపడుతున్నారు

ప్రధాని విచారం

సంత్ ఫతేసింగ్ నిర్ణయం తనకు అమిత విచారాన్ని కలిగించిందనీ, యిప్పటికైనా ఆయన తమ నిర్ణయాన్ని పునరాలోచించుకోగలరని ఆశిస్తున్నాననీ ప్రధాని శాస్త్రి అకాలీదళ్ కార్యదర్శి శ్రీ లఛ్మన్‌సింగ్ [illegible] ఒక లేఖ రాశారు.

ఉన్నత స్థాయిలో చర్చలు

న్యూఢిల్లీ ఆగస్టు 28

పంజాబీసుబా నిర్మాణానికై ఆత్మాహుతికి సంత్‌ఫతేసింగ్ నిర్ణయించుకోవడ వల్ల ఏర్పడిన పరిస్థితిపై నేడు తిరిగి కేంద్ర ప్రభుత్వం ఉన్నతస్థాయిలో చర్చలు జరిపింది

ఈ సమస్యపై రెండు విడిగా హోంమంత్రి సలహాలను విన్న అనంతరం ప్రధాని శాస్త్రి నేడు మంత్రివర్గ సభ్యులను సమావేశపర్చారు.

కాశ్మీర్‌పై పాకిస్తాన్ దురాక్రమణ వల్ల ఏర్పడిన తీవ్ర పరిస్థితి దృష్ట్యా ఆమరణ నిరాహార దీక్షను విరమించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం సంత్‌ఫతేసింగ్‌ను కోరదలచుకున్నట్లు తెలుస్తున్నది సెప్టెంబరు 10 నుంచి నిరాహార దీక్ష ప్రారంభించటానికి ఫతేసింగ్ సంకల్పించుకున్నారు.

కేంద్ర మంత్రులతో రాష్ట్ర మంత్రుల భేటీ

మంత్రివర్గ సభ్యుల సమావేశానికి ముందు కేంద్ర హోంమంత్రి శ్రీ జి. యల్. నందా పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్, హోంమంత్రి శ్రీ దర్బారాసింగ్, రెవెన్యూ మంత్రి శ్రీ జి. యస్. ధిల్లన్‌లతో చర్చలు జరిపారు

నేటి సాయంత్రం శ్రీ రామకిషన్ విద్యాశాఖ మంత్రి ప్రబోధచంద్ర ప్రధాని శాస్త్రిని కలుసుకున్నారు

శ్రీ రామకిషన్ శ్రీ ధిల్లన్, శ్రీ చంద్రలు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను విడివిడిగా నేడు కలుసుకొని చర్చలు జరిపారు.

సాదిక్ అభ్యర్థనకు సంత్‌ఫతేసింగ్ నిరాకరణ

కాశ్మీర్‌లో ఏర్పడిన తీవ్ర పరిస్థితిదృష్ట్యా ఆమరణ నిరాహారవ్రతాన్ని ప్రారంభించవలదని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ చేసిన అభ్యర్థనను శ్రీ సంత్‌ఫతేసింగ్ నిరాకరించారు

శ్రీ సాదిక్ విజ్ఞప్తికి సమాధానంగా శ్రీ ఫతేసింగ్ ఒక టెలిగ్రామును పంపుతూ పంజాబీల కోర్కెను వెంటనే అంగీకరించమని ప్రధాని శాస్త్రిని కోరవలసినదిగా శ్రీ సాదిక్‌ను తెల్పారు.

ఐక్యాందోళనకు సంత్ ఫతేసింగ్, తారాసింగ్‌ల నిర్ణయం

పంజాబీసుబా నిర్మాణానికై మాస్టర్ తారాసింగ్, సంత్‌ఫతేసింగ్‌లు నేడు ఐక్య ఆందోళన సల్పాలని నిర్ణయించుకున్నారు

ఉభయవర్గాల మధ్య నేడు 45 నిమిషాల సేపు చర్చలు జరిగిన అనంతరం ఈ నిర్ణయం గైకొనబడింది.

సమావేశానంతరం శ్రీ తారాసింగ్ పత్రికా విలేకరులతో మాటాడుతూ సంత్‌ఫతేసింగ్ ప్రారంభించే ఉద్యమాన్ని తాము హృదయ పూర్వకంగా బలపరుస్తామని చెప్పారు.

నగల రక్షణకు ఏర్పాట్లు

అమృతసర్ డిప్యూటీ కమిషనర్ నేడు అమృతసర్ దేవాలయ కమిటీకి మేనేజిమెంటుకు ఉత్తర్వు జారీచేస్తూ, దేవాలయం కాని నగరం రక్షణకు తగు ఏర్పాట్లు చేయవలసి ఉంటుందని ఆదేశించారు.

పంజాబీసుబా కోసం ఆందోళన ప్రారంభం కానున్న దృష్ట్యా ఈ చర్య గైకొనబడిందని పంజాబ్ ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

బొంబాయి హుండీ మార్కెట్‌పై ఆఫీసర్ల దాడి

దొంగరికార్డుల పట్టివేత

బొంబాయి, ఆగస్టు 27

సుమారు 100 మంది ఇన్‌కంటాక్స్ ఆఫీసర్లు, వారి సిబ్బంది హుండీ మార్కెట్టుపైబడి జమాఖర్చుల వ్రాయని పెద్దమొత్తం డబ్బును, నగలను, పాత తేదీలు వేసిన చెక్కులను, అకౌంటు పుస్తకాలను, ఇతర రికార్డులను స్వాధీనం చేసుకున్నారు దొంగడబ్బును బయటికి తీయుటకు జరిగిన ప్రయత్నంలో భాగంగానే యీ దాడి జరిగింది.

అదే సమయంలో సుమారు 50 వ్యాపార, నివాస కేంద్రాలపై జరిగిన దాడులలో దొరికిన రికార్డులు కూడా ఎన్నో కోట్ల దొంగడబ్బుకు సంబంధించిన సమాచారం బయటపెట్టగలవని అధికార పూర్వకంగా చెప్పబడింది

సుమారు రెండు, మూడు కోట్ల దొంగ డబ్బుకు సంబంధించిన సమాచారం ఈ దాడుల వల్ల బట్టబయలుకాగలదని విశ్వసించబడుతోంది.

జి.వి. రామానుజరావు నాయుడుగారి అంత్యక్రియలు

విజయవాడ ఆగస్టు 28

మెస్సర్స్ బ్రహ్మయ్య అండ్ కో సీనియర్ పార్టనర్ శ్రీ జి. వి. రామానుజరావు నాయుడుగారి భౌతికకాయానికి నేటిసాయంత్రం ఇక్కడ అంత్యక్రియలు జరిగాయి

దీనికి ముందు అనేకమంది పుర ప్రముఖులు, మిత్రులు శ్రీ నాయుడుగారి భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి సమర్పించారు

శ్రీ నాయుడిగారి భౌతికకాయాన్ని ఆయన స్వగృహంనుండి గాంధీనగరం, బీసెంట్‌రోడ్ గుండా పెద్ద ఊరేగింపుతో స్మశాన వాటికకు తీసుకొని వెళ్ళారు.

ఊరేగింపులో శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య శాసన సభ్యులు శ్రీ టి.వి.యస్. చలపతిరావు నవయుగ ఫిలింస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు డా॥ చిన్నమనేని వెంకటేశ్వరరావు, ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. యల్. యన్. ప్రసాద్ విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, మారుతి సినిమా హాలు ప్రొప్రయిటర్ శ్రీ పి. యస్. బెనర్జీ తదితర అనేకమంది పుర ప్రముఖులు పాల్గొన్నారు

ఊరేగింపు సందర్భంలో నాయుడుగారి భౌతికకాయాన్ని బ్రహ్మయ్య అండ్ కో ఆఫీసు వద్దకు తీసుకొని వెళ్ళారు. అక్కడ శ్రీ బ్రహ్మయ్యగారు, నాయుడుగారి సహోదరులైన శ్రీయుతులు కె.పి. సుబ్బారావు డి. సీతారామయ్య [illegible] ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేశారు.

అహింస: బలప్రయోగం

గాంధీజీ సిద్ధాంతానికి రాష్ట్రపతి భాష్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

మహాత్మాగాంధీ ప్రబోధించిన అహింసకు అర్థం బలప్రయోగం ఎన్నడూ ఏ పరిస్థితులలోనూ చేయరాదని కాదని రాష్ట్రపతి రాధాకృష్ణ నేడు వ్యాఖ్యానించారు.

గాంధీజీ శతజయంతి జాతీయ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రాధాకృష్ణ ఇంకా ఇలా అన్నారు:

"గాంధీజీ చెడును సాధ్యమైతే ప్రేమతో లేకపోతే బలంతో పోగొట్టాలని చెప్పారని అన్నారు.

1969 లో జరిగే గాంధీజీ శతజయంత్యుత్సవాలకు 62 మంది సభ్యులతో కూడిన జాతీయ కమిటీని ప్రభుత్వం నియమించింది దీనికి రాష్ట్రపతి రాధాకృష్ణ అధ్యక్షులు.

కేంద్ర విద్యామంత్రి చాగ్లా మాట్లాడుతూ ఈ ఉత్సవాలు భారతదేశంలోనేకాక ప్రపంచమంతటా జరుగుతాయని అన్నారు. "గాంధీజీ యావత్ ప్రపంచానికి చెందినవారు" అని అన్నారు.

మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ యాజమాన్యాన గల నేపా కాగితపు మిల్లు జూలైతో అంతమయ్యే మూడు మాసాల్లో 7571 టన్నుల న్యూస్ ప్రింట్‌ను ఉత్పత్తి చేసింది.

కాశ్మీరు లోయలో చెల్లాచెదురైన అక్రమ ప్రవేశదారులు

భారత దళాలకు కన్పించకుండా తప్పించుకు తిరుగుతున్నట్లు వార్త

శ్రీనగర్ ఆగస్టు 27

కాశ్మీరు లోయ ప్రాంతంలో గత 24 గంటలలోను భారత రక్షణ దళాలకు పాక్ సాయుధమూక ఎక్కడా తారసిల్లలేదు

పాక్ సాయుధ మూకకోసం భారత రక్షణ దళాలు గాలిస్తూనే వున్నాయి

సాయుధమూక చిన్న చిన్న ముఠాలుగా చెల్లాచెదరై పోయినట్లు తెలుస్తున్నది.

సిక్కిం మహారాజా సానుభూతి

కాశ్మీరు పరిణామాలపై సిక్కిమ్ మహారాజా తన దేశ సానుభూతిని భారతదేశానికి తెలిపారు,

సిక్కిమ్ మహారాజా గ్యాంగ్‌టక్‌లో పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ, భారత సైనిక బలాలు విధిలేక యుద్ధ విరమణ రేఖను అతిగమించవలసి వచ్చినదని అన్నారు.

భారత సైనిక బలాలు కాశ్మీర్ యుద్ధ విరమణ రేఖను అధిగమించినందుకు కొలంబోలోని షియానాయకులు అభినందనలు తెలిపారు. 'ఆజాద్ కాశ్మీరు' అన్నది భారత భూభాగమేనని వారు వక్కాణించారు.

పాక్ దురాక్రమణపై అమెరికా పత్రిక వ్యాఖ్య

కాశ్మీరులో దురాక్రమణకు పాల్పడినది పాకిస్తాన్‌యేనని అమెరికా పత్రిక 'డిన్వర్ పోస్టు' వ్యాఖ్యానించింది.

అమెరికా ఆర్థిక ఆయుధ సహాయాన్ని అపారంగా పొందిన అయూబ్‌ఖాన్ విశ్వాసఘాతుకంగా ప్రవర్తిస్తున్నట్లు ఆ పత్రిక ఆక్షేపించింది.

బెర్ట్రాండ్ రస్సెల్ తంతి

కాశ్మీరు సమస్యను సైనికంగాకాక రాజకీయ పద్ధతిలో పరిష్కరించాలని కోరుతూ బ్రిటిషు శాంతి ఉద్యమ నాయకుడు బెర్ట్రాండ్ రస్సెల్ భారత ప్రధాని శాస్త్రికి కేబుల్ పంపారు పాకిస్తాన్‌తో ప్రత్యక్ష సంప్రతింపులు ప్రారంభించవలసిందిగా ఆ కేబుల్‌లో కోరారు.

ప్రస్తుత కాశ్మీర్ కల్లోలానికి పరిష్కార మార్గం

అక్రమ ప్రవేశాన్ని నిరోధించే పర్యంతం లేదని ప్రభుత్వ ప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ ఆగస్టు 28

కాశ్మీర్‌లో ప్రవేశించిన పాక్ దాడిదారులను పూర్తిగా అణచివేసి పాక్ దుండగుల అక్రమ ప్రవేశం పూర్తిగా నిరోధింపబడే పర్యంతమూ ప్రస్తుతం కాశ్మీర్‌లో ఏర్పడిన ప్రమాదానికి శాంతియుత పరిష్కారం మేదీ లేదని అధికార ప్రతినిధి నేడిక్కడ స్పష్టం చేశారు

కాశ్మీర్ రాష్ట్రంలో విద్రోహ చర్యలు జరపడానికి రాష్ట్ర ప్రజానీకంలో తిరుగుబాటును రెచ్చగొట్టడానికి పాకిస్తాన్ వేలాది మంది పాక్ సాయుధ దుండగులను [illegible] జమ్మూ కాశ్మీర్‌లోకి దొంగదారులా ప్రవేశ పెట్టినందున ఇది స్పష్టమని ఆయన అన్నారు

ఈ సందర్భంలో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ భారత రక్షణ బలగాలు ఏ పరిస్థితిలోనూ పాక్ దాడిదార్లను మరలి పోనిస్తాయని తాను భావించడం లేదన్నారు చాలా కొద్దిమంది తప్పించుకొని పోవచ్చు కానీ వారిని మట్టుపెట్టడం మన లక్ష్యం అని ఆయన అన్నారు

పాకిస్తాన్ మనపై తీవ్రపరిస్థితిని రుద్దింది దీనిని అత్యంత సమర్థవంతంగా త్రిప్పికొట్టడం మన లక్ష్యం" అని అన్నారు.

ప్రస్తుతం కాశ్మీర్‌లో ఏర్పడిన ప్రమాదం విషయంలో విదేశ రాయబారుల అభిప్రాయం భారతదేశానికి అనుకూలంగా వున్నదన్నారు.

ఒక దేశానికిగాని ఒక ఏజెన్సీకిగాని అనుకూలంగా వున్నట్లుగా చిత్రించడానికి ఏ విషయాన్ని తాము చెప్పదలచుకోలేదని అలా చెపితే పరిస్థితి మరింత ఉద్రిక్తమయ్యేందుకు తోడ్పడుతుందని ఎక్కువ దేశాలు భావిస్తున్నాయని ఆయన అన్నారు.

అమెరికాలోని ప్రజాభిప్రాయం పూర్తిగా భారతదేశానికి అనుకూలంగా వున్నదన్నారు సాయుధ పాకిస్తానీయుల ప్రవేశం అక్రమంగా మొదలవటం ప్రారంభించడం మూలంగానే ఈ ప్రమాదం ఉత్పత్తి అయిందని అమెరికా భావిస్తున్నదన్నారు మన పరిస్థితిని గురించి వారికి గణనీయమైన అవగాహన వున్నది అని ఆయన చెప్పారు

బ్రిటిష్‌వారి వైఖరిని గురించి అడిగిన దానికి సమాధానం చెబుతూ కామన్వెల్తులోని రెండు సభ్య రాజ్యాల ఈ సంఘర్షణలో చిక్కుకోను ఇష్టపడనందున బ్రిటన్ కూడా పరిస్థితిని పూర్తిగా అవగాహన చేసుకున్నదనేందుకు ఆస్కారం వున్నదన్నారు

అయితే ఇప్పుడే వారు తమ అభిప్రాయాన్ని బాహాటంగా ప్రకటించకపోవచ్చునన్నారు

"సోవియట్ యూనియన్ కూడా పాకిస్తాన్‌ను బాహాటంగా ఖండించదలచుకోలేదు అయితే పాక్ సాయుధ దుండగుల చొరబాటే కాశ్మీర్ కల్లోలానికి మూలకారణమని వారు గుర్తించినట్లు మనం విశ్వసిస్తున్నాం' అని చెప్పారు

కాశ్మీర్ సమస్యపై సోవియట్ వైఖరిలో మార్పేమీలేదు భారతదేశంలోని రాష్ట్రాలలో ఒకటిగా జమ్మూ కాశ్మీర్‌ను సోవియట్ యూనియన్ గుర్తించింది. ఇటీవల ప్రావ్దా చేసిన తాజా ప్రకటనలో ఎవరిది తప్పు ఎవరిది ఒప్పు అనే విషయం ప్రస్తావించకపోయినప్పటికీ భారతీయ వైఖరిని అర్థం చేసుకొని పూర్తిగా అభినందించినట్లు విషయ ధోరణిలో స్పష్టంగా బోధపడుతున్నది

భారత - పాకిస్తాన్ దేశాలమధ్య యుద్ధం ప్రారంభం కారాదని, ఈ సమస్య శాంతియుతంగా పరిష్కరించబడాలనీ సోవియట్ యూనియన్ కాంక్షిస్తున్నది" అని అన్నారు

ప్రస్తుతం కాశ్మీర్‌లో ఏర్పడిన ప్రమాదం గురించిన యదార్థ సమాచారం ప్రపంచానికి తెలియాలని, ఐరాస ప్రధాన సైనిక పరిశీలకుడు జనరల్ నిమ్మో సమర్పించిన నివేదికను భద్రతాసంఘానికి సమర్పించాలని భారత ప్రభుత్వం ఐ. రా. స. ప్రధాన కార్యదర్శిని కోరిందని చెప్పారు.

'పాకిస్తాన్‌ది పూర్తిగా తప్పు మనది పూర్తిగా ఒప్పు' అని మనం విశ్వసిస్తున్నాం పాక్ నేరాన్ని ఈ నివేదిక తెలియచేయగలదనే విశ్వాసం మనకున్నది అని అన్నారు.

ఐ. రా. స ప్రధాన కార్యదర్శి తాను చేయదలచుకున్న ప్రకటనను పాకిస్తాన్ ఒత్తిడి మూలంగానే ఉపసంహరించుకున్నారని భారత ప్రభుత్వం విశ్వసిస్తున్నదన్నారు.

ఈ ప్రకటనను ప్రచురించరాదని భారత ప్రభుత్వం ఎన్నడూ యూథాంట్‌కు చెప్పలేదని అన్నారు.

యూథాంట్‌పై పశ్చిమ రాజ్యాల ఒత్తిడి

యూథాంట్‌పై ఎక్కువ దేశాల ఒత్తిడి ఏమైనా వున్నదా? అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ 'అదిమనకు తెలియదు

ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి వివిధ వ్యక్తులతో సంప్రదిస్తారు ఆయన వారితో ఏమి మాటాడేది మనకు తెలియదు ఈ విషయంలో పత్రికా వార్తలను ఆయన ధృవీకరించాలి లేదా ఖండించాలి" అని అన్నారు.

ఈ ప్రకటన జారీచేయకుండా ఉండడానికి యూథాంట్ నిర్ణయించుకున్నందుకు కొంత అసంతృప్తి కలిగింది, అయితే ఐ రా స ప్రధాన కార్యదర్శి పరిస్థితిని, ఇబ్బందులను భారత ప్రభుత్వము అర్థం చేసుకున్నదన్నారు

యూథాంట్ ప్రకటన ముసాయిదా ప్రతిని భారత శాశ్వత ప్రతినిధికి ఇచ్చినట్లు తెలిపారు. ఈ ప్రకటనలో భారతదేశం సంతృప్తిపడని అంశాలు, భారతదేశం పూర్తిగా అంగీకరించే అంశాలుకూడా వున్నాయన్నారు

ఐ. రా. స ప్రధానకార్యదర్శి ప్రత్యేకించి యూథాంట్ పట్ల మనకు అపారమైన గౌరవమున్నదని, ఆయన చిత్తశుద్ధిపట్ల విశ్వాసం వున్నదని చెప్పారు

కాశ్మీర్ సమస్యపై భారత పాకిస్తాన్ దేశాల మధ్య ప్రత్యక్ష సంభాషణలు ఏమైనా జరిగాయా అని అడిగినదానికి సమాధానం చెబుతూ ఆగస్టు 7 వ తేదీన సమాచారం అందినతోడనే పాక్ అధ్యక్షుడు అయూబ్‌ను కలుసుకొని ఈ నూతనపరిణామం వల్ల భారత దేశం చెందుతున్న తీవ్ర ఆందోళనను తెలియపరచవలసిందిగా భారత హైకమిషనర్‌కు ఆదేశాలివ్వబడ్డాయన్నారు భారత రాష్ట్రపతి ప్రధానుల ప్రత్యేక ఆందోళనను అయూబ్‌ఖాన్‌కు తెలిపి సాయుధ పాకిస్తానీల అక్రమ ప్రవేశాన్ని నిరోధించవలసినదిగా అయూబ్‌ఖాన్‌ను కోరమని చెప్పడం జరిగిందన్నారు

అయూబ్‌ఖాన్ భారతీయ ప్రతినిధిని కలుసుకొన [illegible] పాక్ ప్రభుత్వంలోని కొన్ని శాఖల అధికారులను భారత హైకమిషనర్ కలుసుకొనగా 'ఈ అక్రమ ప్రవేశాన్ని గురించి తమకేమీ తెలియదు' అని వారు చెప్పారు,

మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ భారతదేశం యుద్ధ విరమణ రేఖను అధిగమించడం ఆత్మరక్షణకేనని పునరుద్ఘాటించారు

పాక్ దుండగులను త్రిప్పికొట్టడానికి భారతదేశం పూర్తిగా సర్వశక్తులను వినియోగించాలా అన్న ప్రశ్నకు 'ఈ విషయమై ఇంకా ఆలోచించలేదు' చెప్పారు

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి ప్రవేశం

(1 వ పేజీ తరువాయి)

[illegible] అన్నారు

ఇప్పటికి భారత భూభాగంలో ప్రవేశించిన 978 మంది దొంగచాటు దార్లను భారత సైనికులు చంపివేశారు

వీరుగాక 101 మందిని భారత సైనికులు బందీలుగా పట్టుకున్నారు

భారత సైనికులలో 122 మంది ఈకార్యక్రమంలో చనిపోయారు, 81 మంది సివిల్ పోలీసులు మృతి చెందారు. 100 లోపు పౌరులు మరణించారు.

యుద్ధ విరమణ రేఖ అధిగమించడంపై జయప్రకాశ్ వ్యాఖ్య

కలకత్తా ఆగస్టు 28

అక్రమ ప్రవేశ ప్రమాదాన్ని సమర్థవంతంగా నిరోధించేందుకు యుద్ధ విరమణ రేఖకు అవల స్థావరాలను ఆక్రమించడంలో భారతదేశం దాని హద్దులలోనే మాత్రమే వర్తించిందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నేడిక్కడ అన్నారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడిక్కడ పి. టి. ఐ. విలేకరికి ఇంటర్వ్యూ ఇస్తూ దీనిని యుద్ధాన్ని పెంపొందించే చర్యగా పరిగణించడం తప్పని అన్నారు

భారతదేశంలోని కొందరు రాజకీయ నాయకులు చెప్పుచున్నట్లు ఆజాద్ కాశ్మీర్ మొత్తాన్ని ఆక్రమించుకోవాలని భారత ప్రభుత్వం కాంక్షిస్తున్నదని తాను భావించడం లేదన్నారు

లాతితిల్లా ప్రాంతంలో తిరిగి పాక్ కాల్పులు

షిల్లాంగ్, ఆగస్టు 28

అస్సాం - తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని లాతితిల్లా ప్రాంతంలో తూర్పు పాకిస్తాన్ రైఫిల్‌దళాలు గతరాత్రి తిరిగి కాల్పులు ప్రారంభించాయి వారం రోజులుగా ఇక్కడ ప్రశాంతంగావుంది. ఆటోమాటిక్ ఆయుధాలతో ఇరవై రౌండ్లు వారు కాల్పులు సాగించారు భారత సరిహద్దు రక్షణదళాలు వారిపై తిరిగి కాల్పులు సాగించాయి.

లఘు పరిశ్రమల కోటాలో తగ్గింపు

హైదరాబాద్ ఆగస్టు 28

రాష్ట్రంలోని పరిశ్రమలకు ముఖ్యంగా లఘు పరిశ్రమలకు ముడిసరుకుల కోటాను తగ్గించడం తనకుకూడా ఎంతో విచారకరంగా వున్నదని రాష్ట్ర ఆర్థికశాఖ, పరిశ్రమలశాఖ మంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డి ప్రకటించారు

ఈ విషయంలో పరిశ్రమల సాధక బాధకాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడానికి రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేక కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

అధికారభాషాబిల్లు విషయంలో ఏకాభిప్రాయంలేని స్థితి

హిందీయేతర రాష్ట్రాల కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల సమావేశంలో

న్యూఢిల్లీ ఆగస్టు 28

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో అధికార భాషాబిల్లును భాషా తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం వాయిదా వేయాలన్న సూచనపై హిందీ యేతర రాష్ట్రాల కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల అభిప్రాయాన్ని తెలుసుకునే నిమిత్తం నేడిక్కడ కేంద్ర హోం మంత్రి ఏర్పాటు చేసిన సమావేశం ఏకాభిప్రాయానికి రాలేదు

హోం శాఖకు సంబంధించినంతవరకూ అధికార భాషా బిల్లును, భాషా తీర్మానాన్ని రెండింటి ప్రవేశపెట్టేందుకు నోటీసు యివ్వడం జరిగిందని, వాటిని పార్లమెంటులో ప్రవేశ పెట్టేందుకు తాము సిద్ధంగా వున్నామని హోం మంత్రి శ్రీ నందా ఈ సమావేశంలో తెలిపారు

ప్రస్తుత పరిస్థితులలో వివాదాస్పద విషయాలను నివారించాలనేదే తన వ్యక్తిగత అభిప్రాయమని, ప్రధాన సమస్యల నుండి ప్రజల దృష్టిని మరలించే ప్రయత్నమేదీ జరగరాదని ఆయన అన్నారు. అంటే దీనర్థం ఈ బిల్లును గానీ తీర్మానాన్నిగానీ బుట్టదాఖలు చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యంగాదనీ, ఈ విషయానికి సంబంధించిన ప్రతి అంశంలోనూ ప్రభుత్వం పూర్తిగా ముందుకు పోవడానికే సిద్ధంగా వున్నదనీ అన్నారు

కాశ్మీర్‌లో పాక్ దురాక్రమణ ఫలితంగా నేడుఏర్పడిన క్లిష్టపరిస్థితిలో ఈబిల్లువగైరాలను వాయిదా వేయాలని వచ్చిన సూచనను పురస్కరించుకొని ఈ సమావేశం జరిగింది

ఈమాసపు మొదట్లో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో సాధారణంగా అంగీకారం వ్యక్తమైంది. కాని హిందీయేతర రాష్ట్రాల సభ్యుల అభిప్రాయాలను తెలుసుకొనడం అవసరమన్న ప్రధాని సూచనననుసరించి ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ఈ బిల్లు ఆమోదింపబడాలని మద్రాసు రాష్ట్ర సభ్యులు తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు. ఈ బిల్లును వాయిదా వేయాలని మహారాష్ట్ర, గుజరాత్ సభ్యులు కోరారు

జనవరి 26 వ తేదీకి ముందున్న యథాతథ పరిస్థితిని కొనసాగిస్తే ఈ బిల్లును ప్రస్తుతానికి వాయిదా వేయవచ్చునని మైసూరు, కేరళ, ఆంధ్ర పశ్చిమ బెంగాల్ అస్సాంకు చెందిన కొంత మంది సభ్యులు అన్నారు.

అనుమానాలను నివారించేందుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ఈ బిల్లును ప్రవేశ పెట్టాలని దీని పరిశీలనను వచ్చే సమావేశానికి వాయిదా వేయాలని వీరిలోనే మరి కొందరు సభ్యులు సూచించారు

రాష్ట్రముఖ్యమంత్రులు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాలను రూపొందించిన ఈ భాషా తీర్మానం ఆచరణ సాధ్యంకాదని కొంతమంది సభ్యులు అసంతృప్తి ప్రకటించారు.

అధికార భాషాబిల్లు తీర్మానం విడివిడిగా ప్రతిపాదించే బదులు వీని రెంటిలోని అంశాలను క్రోడీకరించి ఒక సమగ్రమైన బిల్లును ప్రవేశ పెట్టాలని మరికొంత మంది సభ్యులు సూచించారు

ఈ సందర్భంలో హోం మంత్రి జోక్యం కల్పించుకొని తీర్మానం బిల్లు రెండూ కలిసే వుంటాయని, బిల్లు విస్తృతంగావుంటుందనీ, శ్రీ జవహర్లాల్‌నెహ్రూ యిచ్చిన హామీలను గౌరవించకూడదనే ఉద్దేశ్యమేదీ ప్రభుత్వానికిలేదని చెప్పారు.

పాక్ నాయకుల బెదిరింపులు

కరాచీ ఆగస్టు 28

"ఆజాద్ (పాక్ ఆక్రమిత) కాశ్మీరు"పై భారతదేశం ప్రారంభించిన దురాక్రమణ కాండ"గా తన దేశప్రజలను అదుపులో పెట్టడం ఇక తన తరంకాదని పాక్ ఆక్రమిత కాశ్మీరు" అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ ఖాన్ భారతదేశాన్ని బెదిరించాడు

పాక్ ఆక్రమిత కాశ్మీరు ప్రజలు యుద్ధ విరమణ రేఖను అధిగమించి, కాశ్మీరులోకి ఉరుకుతారుట.

భారత నాయకులు నిప్పుతో చెలగాట మాడుతున్నారని కూడా ఆయన అన్నారు.

అమీ తుమీ తేలుస్తాం'

కాశ్మీర్ సమస్య అమీ తుమీ త్వరలోనే తేలబోతున్నదని పాకిస్తాన్ కేంద్ర న్యాయశాఖ మంత్రి ఎస్. ఎమ్. జఫార్ కరాచీలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.



కొత్త సోవియట్ పుస్తకాలు

1. వలస విధానం - వ్యాసావళి కారల్ మార్క్స్ ఫెడరిక్ ఏంగిల్స్ 2.00

బ్రిటన్ మొదలైన సామ్రాజ్యవాదదేశాల వలస దోపిడీని, దాన్ని ప్రతిఘటిస్తూ వలసదేశాల ప్రజలు సాగించిన స్వాతంత్ర్య పోరాటాలను వివరించే గ్రంథం.

2 శాంతియుత సహజీవనం వి. ఐ. లెనిన్ 0.75

ప్రపంచంలో మొట్టమొదట అవతరించిన సోషలిస్టుదేశంయొక్క అధినేత శాంతియుత సహజీవనం ఎందుకవసరమో దాని ప్రాధాన్యత ఏమిటో తెలియజేస్తూ వ్రాసిన కొన్ని వ్యాసాల సంకలనం.

3 సోషలిస్టు భావశాస్త్రము - సంస్కృతి వి. ఐ. లెనిన్ 0.20

విద్యా, విజ్ఞాన, సామాజిక వ్యక్తిత్వం, మతం మొదలైన విషయాలపై సోషలిస్టు దృక్పథమెట్టిదో తెలియజేసే పుస్తకం.

4 ఇరవయ్యవ శతాబ్దపు పెట్టుబడిదారీ విధానం ఇ. వార్గా 3.00

20 వ శతాబ్దంలో పెట్టుబడిదారీ విధానపు ఆర్థిక నియమాలు అమలు జరిగే తీరును [illegible] ఆ విధానానికి కాలదోషం పట్టిందన్న మార్క్సు ప్రవచనం ఎంత వాస్తవికమైనదో యీ గ్రంథం నిరూపిస్తుంది.

5 ప్రజారాసులలో పార్టీ సంబంధం లెనిన్ అవలోకన యన్. యుర్కోలోవిచ్ 0.20

చరిత్రను నిర్మించేవి ప్రజలు అట్టి ప్రజలతో నిత్య సంబంధం ఉంచుకొంటూ నాయకత్వం వహించడమెలాగో తెలియజేసే గ్రంథం.

6 వి. ఐ. లెనిన్ సంక్షిప్త జీవితము లెనిన్ 0.65

అక్టోబరు విప్లవానికి ముందూ, విప్లవ కాలంలోనూ విప్లవం తర్వాతా కమ్యూనిస్టు పార్టీని, ప్రజలను నడిపించడంలో అఖండప్రజ్ఞ ప్రదర్శించిన మహనీయుని జీవిత గాథ.

7. అయిలీత అలెక్సెయ్ తోల్‌స్తాయ్ 1.45

అంగారక గ్రహానికి వచ్చిన ఇద్దరు రోదసీ యాత్రికులు పొందిన విస్మయజనకమైన అనుభవాలు, విచిత్రమైన అనుభూతులు. అద్భుత రీతిలో కల్పనచేసిన అపూర్వ నవలారచన.

8. కానుక వి. సుతేయేవ్ 0.35

పిల్లలకు మంచి కానుక ముచ్చటైన బొమ్మలు. కథతో కథ తిరించి ఎన్నెన్నో ప్రవృత్తులు చేసుకొనే 'సినిమాలు' చూపొచ్చు. అంత మంచి పుస్తకం ఇది.

9. మిత్రుని హృదయము ఇ. కజకేవిచ్ 1.50

ప్రేమకు [illegible] యుద్ధం. రెండవ ప్రపంచ యుద్ధంలో స్వయంగా పాల్గొన్న ఈ రచయిత మహత్తరమైన ప్రేమను కవితగా, కథగాకూర్చి మహోదాత్త నవలగా రూపొందించారు

10 చుక్ గెక్ అన్నదమ్ములు ఆర్కాడిగైదార్ 1.25

చిన్నపిల్లల నవల. ఇద్దరు అన్నదమ్ములు తమ తండ్రి పనిచేస్తున్న టైగా అడవి ప్రాంతానికి సెలవులలో వెళ్ళి అక్కడ పొందిన విచిత్ర అనుభవాలు తెలిపే నవల ఇది.

11. బొమ్మల కథలు యన్. రాద్లోవ్ 0.75

జానపద కథలను రంగు రంగు చిత్రాల సహాయంతో పిల్లలకు మనోరంజకంగా చెప్పే పుస్తకం.

12. బ్రెస్టు దుర్గవీరులు సర్గేయ్ స్మిర్‌నోవ్ 0.80

నాజీ అక్రమ దురాక్రమణను ఎదుర్కొనటంలో సోవియట్ 'బ్రెస్టు దుర్గవీరులు' ప్రదర్శించిన అపూర్వ వీరోచిత కృత్యాలను కళ్ళకు కట్టినట్టు చిత్రిస్తున్న నవల.

పోస్టేజి అదనం

ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ 2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్

వచ్చే మూడు నెలల్లో ఆంధ్రకు 3½ లక్షల టన్నుల ఎరువులు

హైదరాబాదు, ఆగస్టు 27

రాబోయే మూడు మాసాల్లో ఆంధ్రప్రదేశ్‌కి సుమారు 3½ లక్షల టన్నుల ఎరువులు సప్లయి చేయబడతాయని నేడిక్కడ అధికారయుతంగా తెలియజేయబడింది. జూలై మాసాంతానికి 96 వేల టన్నులు, ఇటీవల 80 వేల టన్నుల ఎరువులు సప్లయిచేయబడ్డాయి. ఇంతవరకు గత సంవత్సరం సప్లయి చేయబడిన ఎరువుల మొత్తం 5 లక్షల టన్నులు రాష్ట్ర ప్రభుత్వానికి మొత్తం 8 లక్షల టన్నుల ఎరువులు అందాయి.

రాష్ట్ర అవసరాన్ని పూర్తిగా తీర్చలేకపోయినప్పటికీ పరిస్థితి కొంతవరకు మెరుగు అవుతుందని భావించబడుతోంది (వి. వి)

శ్రీ అమోలక్ రాం
గవర్నమెంటు ప్రెస్ ఉద్యోగుల యూనియన్‌కు ఎన్నిక

హైదరాబాద్ ఆగస్టు 27

గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీయుతులు అమోలక్ రాం, మొహమ్మద్ అహ్మద్‌గారలు ఎన్నికైనారు.

శ్రీయుతులు డి. కె. మూర్తి, హిదాయత్ గౌస్, యం. యస్. లక్ష్మణరావు, ఆఫీసు బేరర్లుగాను, మరో ముప్పైమంది కార్యవర్గ సభ్యులుగానూ ఎన్నికైనారు.

ఈ ఎన్నికలు రహస్య బ్యాలెట్ పద్ధతిని నిన్న జరిగాయి.

4వ ప్రణాళికలో సహకార రంగం
కేటాయింపుల పట్ల మంత్రి అసంతృప్తి

హైదరాబాద్, ఆగస్టు 28

నాలుగో ప్రణాళికలో సహకార రంగానికి కేటాయించ బడిన మొత్తం విషయం గురించి కేంద్ర సహకార మంత్రిత్వశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ అన్నాసాహెబ్ సిందే జాతీయ అభివృద్ధి సమితి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ యల్. పురి తమ అసంతృప్తిని వెల్లడించారు, అని రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి నిన్న యిక్కడ చెప్పారు

వారు ఉభయులూ ఈ వారం రాష్ట్ర ప్రణాళికలో సహకారరంగానికి కేటాయింపుల గురించి సంభాషణలు జరిపారు

రాష్ట్ర ప్రణాళికలో సహకార వ్యాప్తి పథకాలకు కనీసం రు 6 కోట్ల మొత్తమయినా వుంచితీరాలని వారు అభిప్రాయపడ్డారు

రైతాంగం సమిష్టిగా వుంచే ట్రాక్టర్లు యితర వ్యవసాయ పరికరాలు సరఫరా చేసేటందుకు వ్యవసాయ సర్వీసు కో ఆపరేటివ్ సొసైటీని యేర్పాటు చెయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది, అని మంత్రి చెప్పారు

భారతదేశంనుండి పాకిస్తాన్‌కు ఉక్కు ఎగుమతులను లోక్‌సభలో ఉక్కు గనుల మంత్రి శ్రీ సంజీవరెడ్డి సమర్థించారు.



తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అది తప్పక నయమగును

SOVIET TEXT BOOKS
SCIENCE & TECHNOLOGY

LATEST ARRIVALS
ONLY METRIC SYSTEM USED : POPULAR PRICES

Most of them prescribed and recommended as textbooks in Indian Universities and Technical Institutions

Ask for Complete Annotated Catalogue of Text books-1965 with Details of approvals and Recommendations.

Physics, Chemistry, Mathematics

PHYSICS V Perishkin and others, pp 192, Rs 1-50
This textbook for sixth form gives an elmentary knowledge of physics

TEXTBOOK OF GENERAL CHEMISTRY :
B Nekrasov, pp 430 Rs 6-00
Textbook for students of chemical and related subjects

PROBLEMS IN MATHEMATICAL ANALYSIS :
B. Demidovich and others pp 496 Rs 6-00
This collection covers the maximum requirements of general courses in higher mathematics for higher technical schools

BRIEF COURSE IN ANALYTICAL GEOMETRY :
N Yefimov, pp 251, Rs 5-00
This book presents the theoretical foundations of plane and solid analytical geomtery

Engineering and Technology :

FARM MACHINERY
N Bushuyevand others, pp 303, Rs 4-00
This book is a guide for farmers students and all those concerned with agricultural machinery

SCIENCE OF WOOD
L M Perelgin, pp 200 Rs 4-50
This textbook provides authoritative and up to date information about the fundamentals of wood structure

DEVELOPMENT AND EXPLOITATION OF OIL AND GAS FIELD
I Muravyov and others, pp 503, Rs 6-00
This book sets forth modern scientific knowldge on the subject

STEEL FOUNDRY PRACTICE :
P. Bidulya, pp 320, Rs 5-00
The textbook outlines the fundamentals of the theory and practice of steel casting

METAL PROCESS ENGINEERING :
P Polukhin and others, pp 440, Rs 6-00
This course intended for engineers as a basis for successful mastery over a number of special subjects

GAS WELDING AND CUTTING :
D Glizmanenko and others pp 430, Rs. 6-00
A comprehensive textbook on gas welding and cutting

RAILWAY CONSTRUCTION
N. Shadrin and others pp 335' Rs 6-00
This textbook is intended for Students of railway colleges and secondary schools.

ELECTRONICS IN INDUSTRY :
I Kaganov, pp 499 Rs 6-00
This textbook discusses electronic, iron and semiconductor devices and circuits and their applications in industrial electronics.

Postage Extra : Order from

Visalaandhra Publishing House,
Eluru Road Centre Vijayawada-2
Visalaandhra Book House,
Sultan Bazar Hydrabad

ADMARK

పంజాబ్ కాంగ్రెసు విభేదాలు
సమసిపోయాయట!

న్యూఢిల్లీ ఆగస్టు 28

"పంజాబ్ మంత్రివర్గం, ప్రదేశ్ కాంగ్రెస్ పక్షం మధ్య యేర్పడిన వివాదాలు సమసిపోయాయి. దేశ సంక్షోభ స్థితిని యెదుర్కొనేటందుకు నిర్ణయించాం..." అంటూ ఉభయపక్షాలవారూ నేడొక సంయుక్త ప్రకటన చేశారు

హోం మంత్రి నందా యింటివద్ద జరిగిన సమావేశానికి ఉభయపక్షాల ప్రముఖులు హాజరైనారు ఆ సమావేశం అనంతరమే యీ ప్రకటన వెలువడింది.

మంత్రివర్గం పక్షంనుంచి ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్, హోం మంత్రి దర్బారాసింగ్, రవాణాశాఖ మంత్రి [illegible], విద్యామంత్రి ప్రబోధ్‌చంద్ర, ప్రదేశ్ కాంగ్రెసు గ్రూపు తరపున రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దయాల్‌శర్మ, ఉపాధ్యక్షుడు శ్రీ అమర్‌సింగ్ యిద్దరు కార్యదర్శులు శ్రీయుతులు గులాబ్‌సింగ్ హన్సరాజ్‌శర్మ యీ సమావేశంలో పాల్గొన్నారు.

"శ్రీ నందా చండీఘడ్‌లో రూపొందించిన ప్రవర్తనా నిబంధనావళిని పాటించడంలో ఉభయులతో కొన్ని పొరపొచ్చాలు సంభవించాయి. ఇకముందు ఆ నిబంధనావళిని తు. చ. తప్పకుండా పాటిస్తాం."

"విభేదాలన్నింటినీ విస్మరించి యికమీదట దేశ సంక్షోభ స్థితిని యెదుర్కోవడానికి ఐక్యంగా నిలబడతాం" అని వారు ప్రకటించారు.

నందా హర్షం

శ్రీ నందా యీ ఒప్పందాన్ని హర్షిస్తూ ఒక ప్రకటన చేశారు. పంజాబ్‌లో యీనాడు యేర్పడిన పరిస్థితి దృష్ట్యా యిదెంతైనా ప్రమోదకారి అని వ్యాఖ్యానించారు.

రేడియో

మంగళవారం, ఆగస్టు 31

శక 1887 ★ భాద్రపద 9

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం 6.30 శుభోదయం – ప్రసార విశేషాలు: 6.40 ఆం. వా: 6.45 భక్తిరంజని. వి. శ్రీనివాసన్, బృందం. 6.55 సూక్తిముక్తావళి: 7.00 తె. వా: 7.15 ప్రాం. ఒలి, 7.30 సంగీత శిక్షణ, 7.45 టి. కె. రంగాచారి, 8.00 ఆం వా: 8.15 హిం. వా 8.30 వీణ, 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 11.45 హై. బి వలె, 12.05 లలిత సంగీత, 12.15 వార్తలు – వ్యాఖ్యలు, 12.30 కార్మికులకు – హై. బి వలె, 1.00 స్త్రీల కార్యక్రమం, 1.30 గానసుధ: 1.40 హిం. వా. 1.50 తె. వా 2.00 ప్రసార సమాప్తి

సాయంత్రం 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 లలితసంగీతం, 6.00 పురాణకాలక్షేపం, 6.15 ప్రాం. వా 6.20 ప్రస్తుతాంశం, 6.30 హై. బి వలె: 7.00 తె. వా. 7.15 హై. బి వలె, 7.30 రేడియో వార్తావాహిని, 7.45 చిత్ర తరంగిణి, 8.0 ఉత్తరాలకు జవాబులు: 8.15 వాణి ప్రసంగం, 8.30 విశ్వ విద్యాలయాలకు, 8.40 విరామ సంగీతం, 8.55 ప్రస్తుతాంశం: 9.00 ఆం. వా: 9.15 ఆంగ్లము, 9.25 విరామ సంగీతం: 9.30 హై బి వలె 10.00 వీణ 10.30 ఆం వా: 10.35 వాతావరణ సూచన, సమాప్తి, జన గణ మన

హైదరాబాద్ – ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం 6.30 సుప్రభాతం – కార్యక్రమ వివరణ 6.40 ఆం వా: 6.45 భక్తిరంజని 6.55 సూక్తిముక్తావళి: 7.00 తె వా: 7.15 వి. బి. 7.30 వీణ, 7.45 యుద్ధ సంగీత్ 8.00 ఆం. వా. 8.15 హిం వా 8.30 వి. వలె: 9.00 వాతావరణ సూచన సమాప్తి.

మధ్యాహ్నం 11.45 ఈనాటి అంశాలు. మన పరిపాలన కేంద్ర ప్రభుత్వం – ప్రసంగం సులోచనా రెడ్డి, 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికులకు – అభివృద్ధి నివేదిక సంభాషణ 1.00 వి. బి వలె 1.30 వాద్యగోష్ఠి నిలయ విద్వాంసులు, 1.40 చిత్రపట్ సే, 1.50 తె వా 2.00 యుగళ సంగీత్: 2.10 ఉ. వా. 2.20 నగోట్ 2.30 హై వ్యాఖ్యలు మాత్రమే, 3.00 ప్రసార సమాప్తి

సాయంత్రం 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 లలిత సంగీత: 6.00 [illegible] 6.15 ప్రాంతీయ వార్తలు 6.25 ప్రస్తుతాంశం 6.40 గ్రామీణ రేడియోగోష్ఠి, 7.0 తె వా. 7.15 హరికథ పితామహులు నారాయణదాసు – ప్రసంగం 7.30 రేడియోవార్తావాహిని, 7.45 రెండవ ప్రపంచయుద్ధము – ప్రసంగం, 7.55 విరామ సంగీతం 8.00 మీరు కోరినపాటలు, 8.30 విశ్వ విద్యాలయాలకు 8.50 ఈ రోజు పార్లమెంట్: 8.55 ప్రస్తుతాంశం 9.0 ఆం వా: 9.15 ఉ వా 9.30 [illegible] కార్యక్రమం 10.00 ఖయాల్ 10.30 ఆం. వా. 10.35 వాతావరణ సూచన, సమాప్తి – జన గణ మన

హైదరాబాద్ – బి

కడప

465.5 మీ (1130 కిలోసై.)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై.)

సాయంత్రం 6.00 నుండి రాత్రి 9.30 వరకు

89.42 మీ (3355 కిలోసై.)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం 6.30 హై. ఎ వలె 7.45 సమాప్తి

60.12 మీ (4990 కిలోసై.)
8.00 హై ఎ వలె 9.00 సమాప్తి

420.2 మీ (7140 కిలోసై.)
(హైదరాబాద్ మాత్రమే)
మధ్యాహ్నం 11.45 హై. ఎ వలె 12.05 ప్రసార సమాప్తి

12.30 హై ఎ వలె 2.10 వీణ: 2.30 హై ఎ వలె 3.00 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోసై.)

సాయంత్రం 5.30 హై. ఎ. వలె: 7.00 తె వా: 7.15 హై ఎ వలె 9.15 వయొలిన్ నిలయ విద్వాంసుడు, 9.30 హై ఎ వలె, 10.00 వీణ 10.30 హై ఎ వలె, 10.35 వాతావరణసూచన సమాప్తి జన గణ మన,

మద్రాస్ – బి

211.3 మీ (1420 కిలోసై.)

ఉదయం: 6.30 మంగళగానం: 6.40 ఆం వా: 7.00 తె వా: 7.15 మెల్లిసై 7.30 సంగీతామృత, 8.00 ఆం. వా. 8.15 ప్రసార సమాప్తి.

(211.3 మీ 1420 కిలోసై.)

మధ్యాహ్నం 12.30 పాఠశాలలకు – (త). 1.00 ఎన్. గణేశన్, 1.30 ఆం. వా: 1.40 వా. వా. 1.50 తె వా: 2.00 చిత్రగానం 2.10 ప్రసార సమాప్తి

211.3 మీ (1420 కిలోసై.)
(5.30నుండి8.35వరకు 193 మీ.పై గూడా.)

సాయంత్రం 5.30 పాశ్చాత్య సంగీతం, 6.00 ఆం. వా. 6.05 ప్ర. ఎ. వలె 6.20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు కార్యక్రమవివరణ 6.35 వి ఎన్. ఎందరో 7.00 తె. వా: 7.15 మధ్య తరగతి రాజకీయము – ప్రసంగం, 7.30 గీత మాలిక, 8.00 చిత్రగానం 8.30 ఎస్. గణేశన్. 8.50 ఈ రోజు పార్లమెంటు: 8.55 ప్రస్తుతాంశం, 9.00 ఆం వా: 9.15 ఆంగ్లం 9.30 పాశ్చాత్య సంగీతం 10.30 ఆం. వా 10.35 ప్రసార సమాప్తి – జన గణ మన.

ధర్మసాగరంలో నాటుబాంబుల కాంగ్రెస్‌నాయకుడు రావుల ముకుంద రెడ్డి దురాగతం
హైద్రాబాద్, వరంగల్ నుండి వచ్చిన పత్రికా ప్రతినిధుల సమక్షంలో

ధర్మసాగరం, ఆగస్టు 28

ధర్మ సాగరంలో నాటు బాంబులు తయారుచేసి, కమ్యూనిస్టులపై ప్రయోగించి కమ్యూనిస్టులనే అందుకు బాధ్యులను చేస్తున్న, "నాటు బాంబు కాంగ్రెస్ ప్రవీణుడు" స్థానిక ప్రజల శత్రువు అయిన రావుల ముకుందరెడ్డి నేడు తన విశ్వరూపంలో పలువురు పత్రికా ప్రతినిధుల ఎదుట బైటపడ్డాడు.

ధర్మసాగరం మునసబుపై పెద్దలంకి రేగినందున ఇక్కడ జరుగుతున్న యదార్థ సంఘటనలను స్వయంగా పరిశీలించుకోవడం కోసం ఈనెల 28వ తేదీ ఉదయం ఇండియన్ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ విలేకరి ఆంధ్రప్రభ వరంగల్ విలేకరి ధర్మసాగరం వచ్చారు వారు గ్రామపంచాయతీ కార్యాలయంలో అధ్యక్షుని కలుసుకొని గ్రామ పరిస్థితులపై ముచ్చటిస్తుండగా, ఈ సంఘటనలకు ముఖ్యకారకుడు రావుల ముకుందరెడ్డి (కాంగ్రెస్) తన ముఠాతో వచ్చి సంభాషణల మధ్యకు జోక్యం కల్పించుకొని, తన గుట్టు బయట పడకుండా బూతులుతిడుతూ పెద్ది కొట్టుటకు ప్రయత్నం చేశాడు. ఈ పరిస్థితిని గమనించిన విలేకరులు, దగ్గరలోనే ఉన్న రక్షణ పోలీసులు రావుల ముకుందరెడ్డికి అడ్డుపడి ఈ వికృత దర్శ్యాన్ని ముగించారు.

ఈ విధంగా పత్రికా ప్రతినిధుల ఎదుటనే రావుల ముకుందరెడ్డి దౌర్జన్యపద్ధతులు బైటపడ్డాయి. రోజూరోజుకు గ్రామంలో రావుల ముకుందరెడ్డి దుశ్చర్యలు మితిమీరి పోతున్నాయి. గ్రామ కమ్యూనిస్టులను, పార్టీ సానుభూతిపరులను కొడుతూ, తిడుతూ నానా హంగామా చేస్తున్నారు.

పోలీసువారికి చెప్పినా వారు ఏట్టి చర్య తీసుకోవడంలేదు

కాంగ్రెసు పేరుతో వ్యవహరించుకున్న ఈ రజాకారు నాయకునికి జడిసి పోలీసు అధికారులు ప్రజలపై జరుగుతున్న ఈ అసహ్య చర్యలను కిమ్మనకుండా చూస్తున్నారు. ప్రజలు అరక్షిత పరిస్థితిలో జీవిస్తున్నారు. (వి. వి.)

దహగ్రాంలో పోలీసుల దాష్టీకం
భారతప్రభుత్వ నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

భారత భూభాగం మధ్యలో వున్న పాక్ లంక, దహగ్రాంలో అల్ప సంఖ్యాకవర్గంవారి పై హింసాకాండలు, వెళ్లగొట్టడం జరుగుతున్నట్లు వస్తున్నవార్తలు చాలా ఆందోళన కలిగిస్తున్నవని భారత ప్రభుత్వం నేడు ఢిల్లీలోని పాక్ హైకమిషనరుకు ఒక లేఖ అందజేసింది.

"పాక్ పోలీసులు అల్పసంఖ్యాకుల మీద చాలా దాష్టీకం చూపుతున్నారు. ఫలితంగా అక్కడి ప్రజలు చాలా భీతావహులై యున్నారు" అని యీ లేఖలో తెలియజేయబడింది. అత్యాచారాలకు పాల్పడిన పోలీసులపై చర్య తీసుకోవలసిందిగా తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి సలహా ఇవ్వవలసిందిగా ఈ లేఖలో పాక్ హైకమిషనరును భారత ప్రభుత్వం కోరింది.

సముద్రంలో అమెరికా డిస్ట్రాయర్, నౌక ఢీ

వెనిస్, ఆగస్టు 28

నేపిల్స్‌కు 115 మైళ్ళదూరంలో సముద్రంలో అమెరికాకు చెందిన విమాన వాహక నౌక డిస్ట్రాయర్ ఢీ కొన్న ఫలితంగా డిస్ట్రాయర్‌లోని ఒక నావికుడు మరణించాడు. మరొకడు గాయపడ్డాడు. డిస్ట్రాయర్ విమాన వాహక నౌక రెండూ బాగా దెబ్బతిన్నాయి.

అయుబానగర్‌లో తైచుంగ్‌నేటివ్ – గురించి వివరణ

అయుబానగర్ ఆగస్టు 28

ఎకరానికి 44 బస్తాల పంట యిచ్చే 'తైచుంగ్‌నేటివ్–1' రకం వరిగురించి ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ గూహా, దలంగాడు తివారి వస్తున్న సందర్భంలో ఆగస్టు 30వ తేదీ సాయంత్రం 4 గంటలకు అయుబానగర్‌లో మున్సిపల్ ఎలిమెంటరీ హైస్కూలావరణంలో వివరిస్తారు

తెనాలి మునిసిపల్ ఎన్నికలు

తెనాలి, ఆగస్టు 20

తెనాలిమునిసిపల్‌కౌన్సిలు సాధారణఎన్నికలు జరుగుటకు ఈ దిగువ తేదీలు నిర్ణయించబడినవి.

నామినేషన్లు దాఖలు చేయుటకు ఆగస్టు 4 6,7 తేదీలు నామినేషనుల పరిశీలన 8వ తేదీ నామినేషనుల ఉపసంహరణ 10వ తేదీ నిలిచిన నామినేషనుల జాబితా ప్రకటన, అప్పీళ్ళు లేని యెడల 11వ తేదీ అప్పీళ్ళు ఉన్న యెడల 17 తేదీ పోలింగు 21వ తేదీ ఓటు లెక్కింపు 29 తేదీ.

గమనిక

ఆగస్టు 25వ తేదీ విశాలాంధ్రలో డాక్టర్ రాజ్‌బహదూర్‌గౌర్ ఎన్నిక సందర్భంలో డాక్టర్ గౌడ్‌కు 138 ఓట్లు, మార్క్సిస్టు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎర్రా సత్యనారాయణకు 42 ఓట్లు వచ్చాయి అంటే సరిగా అచ్చు కానందున 134 ఓటుగా కనబడుతూంది. పాఠకులు గమనించ కోర్తాము

— సం

సరిహద్దుల్లో యన్.సి.సి. దళాలకు శిక్షణ
మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ వివరణ

భోపాల్, ఆగస్టు 28

యన్ సి. సి. డైరెక్టర్ జనరల్ శ్రీ వీరేంద్రసింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ యన్. సి. సి. దళాలు శిక్షణ కోసం నీఫా సిక్కిం మొదలైన సరిహద్దు ప్రాంతాలకు పంపుతామని అన్నారు

యన్. సి. సి శిక్షణా పథకం క్రింద త్వరలో మోర్టార్లను, తేలికరకం మరతుపాకులను ఉపయోగించటం కూడా నేర్పుతామని ఆయన చెప్పారు

శ్రీ వీరేంద్రసింగ్ ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు ప్రస్తుత పథకం క్రింద పౌరరక్షణ దళాలకు శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు.

యన్ సి. సి. క్రింద ఇప్పటికి 16 లక్షల మందికి రైఫిల్‌ను ఉపయోగించటం నేర్పటం జరిగిందని అన్నారు.

భారత్ విజయాన్ని కాంక్షిస్తూ కేరళలో ముస్లిముల ప్రార్థనలు

కాలికట్, ఆగస్టు 28

కోజికోడ్ జిల్లాలోని 132 మసీదులలో ముస్లిములు, పాక్ దురాక్రమణదారులపై భారత్ విజయాన్ని ఆకాంక్షిస్తూ నిన్న ప్రత్యేక ప్రార్థనలు జరిపారు

ప్రార్థనల అనంతరం ముస్లిములు సమావేశమై పాక్ అక్రమ ప్రవేశకులను తరిమి కొట్టేందుకు భారత ప్రభుత్వం తీసుకునే చర్యలన్నింటినీ బలపరుస్తూ తీర్మానించారు.

మాజీ నాజీ ఏజెంట్ మిన్స్కులో అరెస్టు
అమెరికా ఆక్షేపణ

మాస్కో, ఆగస్టు 28

గత యుద్ధకాలంలో నాజీ ఏజెంటుగా పని చేసిన అమెరికన్ పౌరుడు [illegible] గత గురువారం మిన్స్కు పట్టణంలో సోవియట్ పోలీసులు నిర్బంధంలోకి తీసుకొని అతనిని కొన్ని ప్రశ్నలు అడిగి, తరువాత వదిలివేశారు

ఆ అమెరికన్ పౌరుడు ఇప్పుడు మాస్కోలో వున్నాడు

తమ పౌరుని అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపిస్తూ అమెరికా సోవియట్ ప్రభుత్వానికి ఆక్షేపణ తెల్పింది.

పెద్ద నగరాలలో చట్టబద్ధ రేషనింగ్
శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

తంజావూరు, ఆగస్టు 28

అతిత్వరలో పెద్దనగరాలలో చట్టబద్ధ రేషనింగ్‌ను ప్రవేశపెడతామని కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు.

ఒక్క మద్రాసు నగరంలోతప్ప రాష్ట్రంలో మరెక్కడా చట్టబద్ధ రేషనింగ్ ప్రవేశపెట్టే సమస్య లేదని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను పత్రికావిలేకరులు ఆయన దృష్టికితేగా, భవిష్యత్తునుగురించి చెప్పటానికి తాను జ్యోతిష్కుడిని కానని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో చట్టబద్ధ రేషన్ ప్రవేశపెట్టవలసి వస్తే మంచిదే అని ఆయన అన్నారు.

దేశంలో ఆహార కొరత సమస్యను పరిష్కరించేందుకు సత్వర చర్యలు గైకొనవలసి ఉన్నదని ఆయన నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఆహార కొరత పరిస్థితిని అవకాశంగా తీసుకొని లాభాలు ఆర్జించడానికి చీకటి బజారు వ్యాపారం కొనసాగించడానికి సిద్ధపడుతున్న వ్యాపార వాణిజ్యవర్గాల వైఖరి పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితిని అవకాశంగా తీసుకొని రాజకీయ ప్రత్యర్థులు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారంటూ ఆయన చింతించారు.

భాషా సమస్యను ప్రస్తావిస్తూ ఒక వారం రోజుల్లో పార్లమెంటు ముందుకు అధికార భాషా బిల్లు వచ్చునని తమిళనాడ్ విద్యార్థుల [illegible] పరిశీలించవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం నేటి సాయంత్రం బెంగుళూరునుండి ఇక్కడకు వచ్చారు, ఆయన సోమవారంనాడు తిరిగి ఢిల్లీకి వెళ్తారు

శాశ్వత పౌరరక్షణ వ్యవస్థ
హోం శాఖకు సలహాసంఘం సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 28

పౌరరక్షణ సలహాసమితి తొలిసమావేశం యూనియన్ కేంద్ర హోం మంత్రి అధ్యక్షతన జరిగింది.

దేశంపై పాకిస్తాన్ జరుపుతున్న దురాక్రమణ చర్యల దృష్ట్యా కొనసాగుతున్నా వివాదం దృష్ట్యా పౌర రక్షణ వ్యవస్థను శాశ్వత ప్రాతిపదికపై నెలకొల్పాలని యీ సమావేశం సూచించినట్లు తెలుస్తున్నది. హోంగార్డులు, యన్. సి. సి. దళాల సమీకరణ మొదలైన మరికొన్ని చర్యలను కూడా యీ సమావేశం సిఫార్సు చేసింది.

కావలెను

దినదినాభివృద్ధి చెందుచున్న ఒక చేతి వృత్తిదారునకు తన వృత్తి శాలకు ముడిసరుకు కొని నిలవ చేసుకొనుటకు వెయ్యి రూపాయలు అప్పు కావలెను. నెలకు వడ్డీగా రు 15.00 లు ఇవ్వబడును

పోష్టుబాక్సు నెంబరు 13
గుంటూరు.

ACCOUNT TEST

For Executive Officers, Subordinate officers Parts I, II, P. W. D, Deputy Inspectors & Headmasters tests Zilla Parishad Employees Account test Postal Tuition offered. Prospectus free. Apply Account test Institute, Madras-8"

శ్రీగిరిజాగైడ్సు
3, 4, 5 తరగతులకు
(అన్ని సబక్టులతో)
రు. 1-00, 1-25, 1-90
5వ తరగతి గైడు ఇంగ్లీషు, ఇంగ్లీషు నాన్ డీటెయిల్డు, హిందీ లభించును



జలుబు, తలపోటు, అన్నినొప్పులకు
స్వాన్ బ్రాండ్
యూకలిప్టస్ ఆయిల్
నమ్మకమైనది
Kalpana Products
PALAKOL



విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్ ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర [illegible] విజయవాడ-4 ప్రధాన సంపాదకుడు: ఏటుకూరు బలరామమూర్తి.